క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

హైదరాబాద్

20-10-2026

వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక: 210

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

మా పాఠకులకు, రిపోర్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

దసర శుభాకాంక్షలు

దసర సందర్భంగా మంగళవారం కార్యాలయమునకు సెలవు. కావున బుధవారం ఎడిషన్ వెలువడదు. పునర్దర్శనం గురువారం.

మునిసిపల్ ఎన్నికకు బ్రేక్!

మైదుకూరు మున్సిపాలిటీలో ఎన్నికల ప్రక్రియ రద్దు

ఘర్షణ పూరిత వాతావరణంతో రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

పరిస్థితి అదుపులోకి వచ్చాక మరోసారి..

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో సంచలన పరిణామం. మున్సిపల్ ఎన్నికలలో కీలక ఘటన చోటుచేసుకుంది.

- మిగతా 3వ పేజీలో

నష్టాల్లో 'మెట్రో'!

2లో

ఆరు నెలల్లో రూ. 405 కోట్లకు పైగా లోటు

ఆదాయం పెరిగినా అదే స్థాయిలో వ్యయం

ఇలా అయితే నిర్వహణ చాలా కష్టం

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: హైదరాబాద్ మెట్రో రైలు ఆర్థిక కష్టాల్లో కొనసాగుతోంది. 2026 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో రూ. 405.86 కోట్ల నష్టాన్ని చవిచూసింది.

దటీజ్ పివి సింధు!

వెండి బతుకమ్మ పై ట్రోలింగ్

ఘాటుగా రిప్లై ఇచ్చిన బ్యాడ్మింటన్ క్రీడాకారిణి

2,3లో

నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ పై వేటు!

స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పై పోటీ

సీరియస్ గా తీసుకున్న అధినేత పవన్ కళ్యాణ్

నిర్లక్ష్యంగా వ్యవహరించిన సమన్వయకర్త సూర్యచంద్రను తప్పించిన వైనం

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో మున్సిపల్ ఎన్నికల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కొలిక్కి వచ్చింది

నర్సీపట్నం జనసేన ఇన్చార్జ్ పై వేటు!

(మొదటి పేజీ తరువాయి)

కానీ.. ఎక్కడికక్కడే రెబల్స్ బెడద తప్పడం లేదు. టిడిపికి ఖరారైన స్థానాల్లో జనసేన.. జనసేనకు ఖరారైన స్థానాల్లో టిడిపి నామినేషన్లు దాఖలు చేస్తుండడం తలనొప్పిగా మారుతుంది. రాష్ట్రస్థాయిలో జరిగిన పొత్తుకు విరుద్ధంగా నేతలు వ్యవహరిస్తుండడం పై పెద్ద ఎత్తున అధిష్ఠానాలకు ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన నాయకత్వం రంగంలోకి దిగింది. రాష్ట్రస్థాయిలో జరిగిన పొత్తుల నిర్ణయాన్ని వ్యతిరేకించే నేతలపై చర్యలకు దిగుతున్నాయి ఆ రెండు నాయకత్వాలు. తాజాగా నర్సీపట్నం నియోజకవర్గ జనసేన కార్యకర్త సూర్యచంద్ర పై వేటు పడింది.

బరిలో స్పీకర్ సతీమణి..: నర్సీపట్నం మున్సిపాలిటీని పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీకి కేటాయించారు. అక్కడ స్పీకర్ అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతి చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. కానీ ఇక్కడ జనసేన పొత్తు ధర్మాన్ని పాటించలేదు. చైర్పర్సన్ అభ్యర్థిగా జనసేన నుంచి మాజీ కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య నామినేషన్ దాఖలు చేశారు. ఇదే విషయంపై టిడిపి నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఫిర్యాదుకు వెళ్లాయి. దీంతో పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో నర్సీపట్నంలో సమన్వయం చేయడంలో ఇన్చార్జ్ సూర్యచంద్ర విఫలమైనట్లు భావించి ఆయనను తప్పించారు. జనసేన కు చెందిన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, పంచకర్ల రమేష్ బాబుకు ఆ మున్సిపాలిటీలో సమన్వయ బాధ్యతలను అప్పగించారు.

కఠిన చర్యలే..

మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల దాఖలు ప్రక్రియ ఈనెల 18 వరకు కొనసాగింది. కానీ చాలా మున్సిపాలిటీల్లో జనసేన నేతలు పొత్తు ధర్మాన్ని పాటించలేదు. ఎవరికి వారే అన్నట్టు చైర్మన్ అభ్యర్థులతోపాటు కార్పొరేట్ స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. ఇది పరోక్షంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తోంది. అందుకే పవన్ కళ్యాణ్ సీరియస్ యాక్షన్ లోకి దిగారు. స్క్రూట్నీ సమయానికి నామినేషన్లు ఉపసంహరించుకుంటే మంచిది.. లేకుంటే మాత్రం అక్కడ నిర్లక్ష్యంగా వ్యవహరించిన నేతలపై చర్యలకు ఉపక్రమించనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తెలుగుదేశం పార్టీ సైతం సమన్వయ కమిటీని రంగంలోకి దించింది. ఒత్తు ధర్మానికి వ్యతిరేకంగా ఎక్కడైనా పార్టీ నేతలు పోటీకి దిగితే వారిపై చర్యలకు సైతం వెనుకడుగు వేసే అవకాశం లేదు. మొత్తానికి అయితే జనసేన సీరియస్ గా దృష్టి పెట్టిందని అర్థం అవుతోంది.

నష్టాల్లో 'మెట్రో'!

గత ఏడాది ఇదే కాలంలో నష్టాలు రూ. 380.46 కోట్లు గా ఉన్నాయి. మెట్రోను స్వాధీనం చేసుకున్న తర్వాత రుణాలను రీ షెడ్యూల్ చేసి.. వడ్డీరేట్లను తగ్గించడం ద్వారా నష్టాలను నియంత్రించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకుని ఆర్థికంగా నిలదుక్కుకునేలా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.. కానీ ఈ స్వాధీన ప్రక్రియలో ప్రతిష్ట కొనసాగుతోంది. మెట్రో ఆదాయం అయితే పెరిగింది కానీ.. ఖర్చులు అంతకుమించి అన్నట్టు ఉండడంతో నష్టాలు విస్తరిస్తున్నాయి. 2026 సెప్టెంబర్ 39 ముగిసిన ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో ఎల్ అండ్ టి హైదరాబాద్ మెట్రో రైలు 400 కోట్లకు పైగా నష్టాల్లో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. గత ఏడాదితో పోల్చుకుంటే అర్థ వార్షిక నష్టాలు 25 కోట్లు రూపాయలు పెరగడం గమనార్హం.

నష్టమే అధికం..: మెట్రో రైలు ప్రాజెక్టును విస్తరించాలన్నది తెలంగాణ ప్రభుత్వం లక్ష్యం. కానీ నష్టాలు మాత్రం అధికంగా ఉన్నాయి. ఆదాయం మెరుగుపడుతున్న నష్టాలు తగ్గడం లేదు. ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు 6 నెలల్లో మెట్రో రైలు కార్యకలాపాలు, ఇతర ఆదాయ మార్గాల ద్వారా రూ. 524.78 కోట్ల ఆదాయం సమకూరింది. గత సంవత్సరం ఇదే సమయానికి 497 కోట్లతో పోలిస్తే.. ఈ ఏడాది అదనంగా 27 కోట్లు పెరిగింది. ప్రయాణికుల రవాణా, ఇతర కార్యకలాపాల ద్వారా ఆదాయం పెరిగింది. పెరుగుతున్న నిర్వహణ వ్యయాలను అధిగమించడానికి ఇది ఎంత మాత్రం సరిపోదు. ఇదే సమయంలో మెట్రో నిర్వహణ ఖర్చులు, ఉద్యోగుల జీతభత్యాలు, పరిపాలన వ్యయాలు, నిర్మాణ సంబంధిత ఖర్చులు, రుణాలపై వడ్డీలు, తరుగుదల కలిపి ప్రస్తుత అర్థ సంవత్సరంలో రూ. 930.64 కోట్లకు చేరాయి. గత ఏడాది ఇదే సమయానికి ఈ ఖర్చులు రూ. 878 కోట్లు గా ఉన్నాయి. దీంతో ఆదాయం, దెయ్యాల మధ్య అంతరం మరింత పెరిగింది.

అధిక వడ్డీ..: మెట్రో రైలు ప్రాజెక్టుకు సంబంధించి మొదటి దశ కోసం తీసుకున్న రుణాలపై ఎల్ అండ్ టి హైదరాబాద్ మెట్రో సగటున ఏడు నుంచి ఎనిమిది శాతం వరకు వడ్డీ చెల్లిస్తోంది. ఈ ప్రాజెక్టును ప్రభుత్వం స్వాధీనం చేసుకునే ప్రక్రియలో భాగంగా రుణాలను రీ షెడ్యూల్ చేసి వడ్డీ భారాన్ని తగ్గించాలనేది ప్రభుత్వ వ్యూహంగా ఉంది.. వడ్డీ రేటును 3.5 నుంచి 4% లోపునకు తగ్గించగలిగితే మెట్రో ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఇందుకోసం తక్కువ వడ్డీ రేట్లకు రుణాలను పునర్వ్యవస్థీకరించేందుకు ముందుకు వచ్చే బ్యాంకుల అన్వేషణ బాధ్యతను ఎస్బిఐ క్యాప్స్ కు అప్పగించారు.

దటీజ్ పివి సింధు!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవ ప్రతీక.. బతుకమ్మ పండుగ. రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతోంది. తెలంగాణ ప్రజలు నివాసం ఉంటున్న చోట సందడి కొనసాగుతోంది. ఈ పండుగ వేళ భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్, ఒలింపిక్ క్రీడాకారిణి పీవీ సింధు సోషల్ మీడియా వేదికగా నెటిజన్ కు ఇచ్చిన ఘాటు కౌంటర్ ప్రస్తుతం వైరల్ గా మారింది. ఆటల బిజీ షెడ్యూల్ కారణంగా ఈ ఏడాది బతుకమ్మ సంబరాలను మిస్ అవుతున్నాను అంటూ.. గత ఏడాది పెళ్లయిన కొత్తలో తన భర్తతో కలిసి జరుపుకున్న వేడుకల ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. అయితే ఆ ఫోటోల్లో సింధు చేతిలో వెండి బతుకమ్మ ఉండడాన్ని గమనించిన ఓ నెటిజన్.. పూలు పేర్చితేనే అసలైన బతుకమ్మ అంటారు.. మీ పైత్యాన్ని మా సంప్రదాయాలపై రుద్దకండి అంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తూ ట్రోలింగ్కు దిగాడు.

ఎంతో హుందాగా..

మరోవైపు ఈ ట్రోలింగ్ పై ఏమాత్రం తగ్గకుండా.. అత్యంత హుందాగా స్పందించారు సింధు. ఆ నెటిజన్ నోరు మూయించారు. ఒకరిపై విమర్శలు గుప్పించే ముందు వారి కుటుంబ సంప్రదాయాలు, భావోద్వేగాలను అర్థం చేసుకోవాలని హితవు పలికారు. తన వ్యక్తిగత విషయాలపై స్పష్టతనిచ్చారు. తన పుట్టింట్లో బతుకమ్మ ఆడే ఆచారం లేదని.. కరీంనగర్ కు చెందిన కుటుంబానికి కోడలిగా వెళ్లిన తరువాత ఈ అద్భుతమైన పండుగతో తనకు అనుబంధం ఏర్పడిందని గుర్తు చేసుకున్నారు. తన పోస్టులోని ఫోటో వెనుక కనిపిస్తున్న పెద్ద బతుకమ్మను తానే స్వయంగా రోజంతా కష్టపడి రంగురంగుల పూలతో ఎంతో ప్రేమగా పేర్చానని.. ఆ పూల బతుకమ్మతోనే తాము వేడుకలను అత్యంత ఘనంగా జరుపుకున్నామని స్పష్టం చేశారు. ఇక చేతిలో ఉన్న వెండి బతుకమ్మ విషయానికి వస్తే.. తనను ఆప్యాయంగా తెలంగాణ సంప్రదాయంలోకి ఆహ్వానిస్తూ తన అత్తగారు ఎంతో ప్రేమతో బహూకరించిన కానుక అని ఆప్యాయంగా వివరించారు.

నెటిజన్లు ఫిదా..

ఒక్కసారిగా పీవీ సింధు ఇచ్చిన రిప్లై నెటిజన్లకు ఫిదా గా మారింది. ఎందుకంటే ఎంతో హుందాగా ఆమె స్పందించారు. తన విషయంలో పూర్తి స్పష్టతనిచ్చారు. సంప్రదాయాన్ని గౌరవిస్తూనే అనవసరంగా విమర్శలు గుప్పించే వారికి.. సింధు ఇచ్చిన సమయోచిత సమాధానం ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎంతగానో ఆకట్టుకుంటుంది. సంప్రదాయం తో పాటు కుటుంబ ప్రేమ అనుబంధాలకు కూడా ఎంతో విలువ ఉంటుందని చాటిచెప్పిన ఆమె తీరును నెటిజన్లు, అభిమానులు ప్రశంసిస్తున్నారు. అభినందనలతో ముంచేత్తుతున్నారు. కొందరు సెలబ్రిటీలు చిన్న అంశాలనే వివాదంగా మార్చుతున్న ఈ తరుణంలో.. పీవీ సింధు ప్రదర్శించిన పరిణితిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు.

హైదరాబాద్‌లో ఫేక్ నంబర్ ప్లేట్లపై ఉక్కుపాదం.. 100 వాహనాలు సీజ్

హైదరాబాద్‌లో నకిలీ నంబర్ ప్లేట్లపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

గత 8 నెలల్లో 100 వాహనాలు స్వాధీనం, క్రిమినల్ కేసులు నమోదు పట్టుబడిన వాటిలో 88 ద్విచక్ర వాహనాలు, 12 కార్లు నకిలీ ప్లేట్లు తీవ్రమైన నేరమన్న జాయింట్ సీపీ జోయల్ డేవిస్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు పోలీసుల విజ్ఞప్తి హైదరాబాద్ నగరంలో నకిలీ, ట్యాంపర్ చేసిన నంబర్ ప్లేట్లతో తిరుగుతున్న వాహనాలపై ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపారు. వాహనాల గుర్తింపును దాచిపెట్టడం, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించడం, చట్టపరమైన చర్యల నుంచి తప్పించుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారిని కట్టడి చేసేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 8 నెలల్లో 100 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.



మునిసిపల్ ఎన్నికకు బ్రేక్!

(మొదటి పేజీ తరువాయి)

కడప జిల్లా మైదాకూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం నిలిపివేసింది. సంచలన నిర్ణయం తీసుకుంది. జిల్లా కలెక్టర్ సమర్పించిన సమగ్ర నివేదిక ఆధారంగా.. ఈ మున్సిపాలిటీ ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ఎస్ఈసీ అధికారికంగా ప్రకటించింది. ఒక విధంగా చెప్పాలంటే ఇది సాహస నిర్ణయం అని చెప్పాలి. మైదాకురులో నామినేషన్ల ఘట్టం ప్రారంభమైన నాటి నుంచి రాజకీయ ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. పలు వార్డుల్లో వైసీపీ అభ్యర్థులకు సంబంధించి నామినేషన్ పత్రాలు చించి వేయడం.. నామినేషన్ కేంద్రాల వద్ద భౌతిక దాడులు, బెదిరింపులు, రభస జరిగిందంటూ ఫిర్యాదులు వెల్లువెత్తాయి. శాంతి భద్రతల విఘాతం, అభ్యర్థుల స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసే పరిస్థితి లేకపోవడం పై దాఖలైన ఆధారాలను పరిశీలించిన ఎన్నికల అధికారులు ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నారు.

మూడు రోజులుగా ఉద్రిక్తతలు..

గత మూడు రోజులుగా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలు మైదుకూరు మునిసిపాలిటీలో ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. ఘర్షణ పూరిత వాతావరణం నెలకొంది. పరిస్థితి చేయి దాటడంతో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయి పరిశీలన జరిపి.. మైదుకూరులో ప్రస్తుత వాతావరణం నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అణువుగా లేదని స్పష్టం చేస్తూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక అందించారు. కలెక్టర్ నివేదికలోని అంశాలు, పోలీస్ నివేదికలతో పాటు ప్రతిపక్ష నాయకులు అందజేసిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకున్న ఎన్నికల సంఘం.. అభ్యర్థుల ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించే ఉద్దేశంతో ఎన్నికలను వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీచేసింది.

ప్రభుత్వానికి షాక్..

ఒక విధంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఇచ్చిన ఈ ఆదేశం కూటమి ప్రభుత్వానికి షాక్ లాంటిది. ఎందుకంటే ఇప్పటికే అక్కడ ఏకగ్రీవాలు దిశగా కూటమి అడుగులు వేస్తోంది. తాజాగా ఈ నిర్ణయంతో మైదుకూరు మున్సిపాలిటీలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల ప్రక్రియ రద్దయినట్లు అయింది. అక్కడ రీ షెడ్యూల్ ప్రకటించి.. శాంతిభద్రతలు అదుపులోకి వచ్చాక.. తగిన రక్షణ ఏర్పాట్లతో నామినేషన్ల ప్రక్రియను మళ్లీ మొదటి నుంచి నిర్వహించే అవకాశం ఉంది.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

దసరా పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి..

సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:- ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో విజయాలు, సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దసరా పండుగను ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరియాలని, ప్రజలందరికీ మంచి జరగాలని, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని వారు ఆకాంక్షించారు.

చేనేత రంగం అభివృద్ధికి, కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తునే ఉంటాను

డీసీసీబీ డైరెక్టర్, చండూరు చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్ జూలూరు శ్రీనివాసులు

చేనేత కార్మికులకు, ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు



చండూరు, క్రైమ్ మిర్రర్: చేనేత రంగం భివృద్ధికి, కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి ఎప్పటికీ అందిస్తునే ఉంటానని డీసీసీబి డైరెక్టర్, చండూరు చేనేత సహకార సంఘం మాజీ చైర్మన్, మాస్టర్ వీవర్ జూలూరు శ్రీనివాసులు అన్నారు. ఆయన మాట్లాడుతూ చేనేత కర్మికులకు, ప్రజలందరికీ దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. చేనేత కార్మికులు ఎప్పటికీ తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగు పర్చుకుంటూ ముందుకు సాగలని సూచించారు. మాస్టర్ వీవర్‌గా ఇప్పటికే తాను పలురువురికి ఉపాధి కల్పిస్తున్నానని అది తనకు ఎంతో సంతృప్తిని ఇస్తోందని అన్నారు. పేద చేనేత కార్మికులకు ఇప్పటికే తన వంతు సాయం అందించానని... ఎప్పటికీ కొనసాగుతునే ఉంటుందన్నారు. చేనేత రంగంపైన ప్రభుత్వం దృష్టి సారించి ముడి సరుకుల ధరలు తగ్గించటంతో పాటు సబ్సిడీని పెంచాలని కోరారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి సంక్షోభంలో ఉన్న చేనేత రంగాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పుప్పలగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గండిపేట(క్రైమ్ మిర్రర్): పుప్పలగూడలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ వెనుకవైపు ఉన్న సర్వీస్ రోడ్డు పక్కన చెట్టు కింద కుళ్లిన స్థితిలో మృతదేహాన్ని గుర్తించారు. మృతుడి వయస్సు సుమారు 55 నుంచి 60 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు అంచనా వేస్తున్నారు. నార్సింగి పోలీసుల వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో అపర్ణ ఎలిక్సిర్ విల్లాస్ సమీపంలో మృతదేహం ఉన్నట్లు అక్కడి సెక్యూరిటీ గార్డు సమాచారం అందించారు. దీంతో విల్లాస్ సూపర్‌వైజర్ కొత్తపల్లి సుధాకర్‌బాబు ఘటనాస్థలానికి వెళ్లి మృతదేహాన్ని గుర్తించారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండటంతో సుమారు 10 నుంచి 12 రోజుల క్రితమే వ్యక్తి మృతిచెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడు హాఫ్ స్లీవ్స్ చొక్కా, షార్ట్స్ ధరించి ఉండగా, నడుముకు నీలం రంగు లుంగీ కట్టుకున్నట్లు తెలిపారు. మృతుడి వివరాలు, మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడిని గుర్తించేందుకు తెలిసినవారు లేదా బంధువులు ముందుకు రావాలని పోలీసులు కోరుతున్నారు. మృతుడి వివరాలు తెలిసినవారు నార్సింగి పోలీస్ స్టేషన్‌ను 8712663119, 8712566984 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో ఘనంగా ఆయుధ పూజ

కార్మికులకు పనిముట్లే కొంగుబంగారం: జీఎం ఎన్.రాధాకృష్ణ

మందమర్రి టౌన్ అక్టోబర్ 19 క్రైమ్ మిర్రర్: దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మందమర్రి ఏరియా వర్క్‌షాప్‌లో ఆయుధ పూజ కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ హాజరై,వర్క్‌షాప్‌లోని పరికరాలకు, యంత్రాలకు,పనిముట్లకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్క్‌షాప్‌లో పనిచేసే సిబ్బంది సుఖసంతోషాలతో ఉండాలని, విధి నిర్వహణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండాలని ఆకాంక్షించారు.మన నిత్య జీవితంలో, ముఖ్యంగా పారిశ్రామిక రంగానికి మనం ఉపయోగించే పనిముట్లు, యంత్రాలే ఆయుధాలు అని అన్నారు.మన జీవనోపాధికి, సంస్థ పురోగతికి దోహదపడే ఈ యంత్రాలను, పరికరాలను దైవసమానంగా భావించి పూజించడం మన సాంప్రదాయం అని తెలిపారు.నిరంతరం కష్టపడే కార్మికులకు ఈ పనిముట్లే కొంగుబంగారం అని ప్రతీ కార్మికుడు విధి నిర్వహణలో భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, యంత్రాలను జాగ్రత్తగా పర్యవేక్షించుకుంటూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అన్నారు. సంస్థ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమైనది అని ఈ పావన దసరా పండగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, సింగరేణి సంస్థ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు.అనంతరం వర్క్‌షాప్ ఉద్యోగులకు, కార్మికులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జీఎం, జి ఎల్. ప్రసాద్, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సాలేంద్ర సత్యనారాయణ, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతి జ,నరేష్ ఇంచార్జ్ డివై జీఎం వర్క్‌షాప్, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్, సదానందం, శ్రీనివాస్ వర్క్ షాప్ ఇంజనీర్లు,ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ శర్మ,అధికారులు, ఏరియా ఇంజనీర్లు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పతికుంటలో వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

వేలాదిగా తరలివచ్చిన మహిళలు.. అర్ధరాత్రి వరకు బతుకమ్మల నిమజ్జనం

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలు రాజేంద్రనగర్ పతికుంట వద్ద వైభవంగా జరిగాయి. చుట్టుపక్కల గ్రామాలు, కాలనీలు, బస్తీల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి తీసుకువచ్చారు. మహిళల ఆటపాటలు, బతుకమ్మ పాటలతో పతికుంట పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. సాయంత్రం 6 గంటల నుంచి ప్రారంభమైన బతుకమ్మల సందడి రాత్రి 2 గంటల వరకు కొనసాగింది. వేలాదిగా తరలివచ్చిన మహిళలు సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను ఆడుతూ, పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పతికుంటలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. రాత్రి పొద్దుపోయే వరకు నిమజ్జన కార్యక్రమం కొనసాగడంతో ఆ ప్రాంతమంతా పండుగ సందడితో కళకళలాడింది. పతికుంట వద్ద బతుకమ్మ వేడుకలకు అవసరమైన ఏర్పాట్లను బీజేపీ గోషామహల్--గోల్కొండ ఇన్‌చార్జి వై. శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుంజ బాబు రావు, బందరు బాలకృష్ణ, అరుణ్, ఈ. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో చల్లా నరసింహారెడ్డి

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గంలో గల జిల్లెలగూడ లోని దుర్గా అమ్మవారిని దర్శించుకోవడానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి. వీరితో పాటు రంగారెడ్డి జిల్లా సెక్రటరీ శేఖర్ రెడ్డి, మీర్పేట్ డివిజన్ అధ్యక్షులు చల్లా బాల్ రెడ్డి, జిల్లెలగూడ డివిజన్ అధ్యక్షులు సిద్దల శ్రీశైలం, జలపల్లి డివిజన్ ఉప అధ్యక్షులు నవీన్ గౌడ్ , మాజీ ఎంపీటీసీ సిద్దల దశరథ్, మాజీ కార్పొరేటర్ పోరెడ్డి భాస్కర్ రెడ్డి, కర్మఘాట్ మాజీ టెంపుల్ డైరెక్టర్ వెంకటేష్ గౌడ్, కర్మఘాట్ మాజీ టెంపుల్ డైరెక్టర్ సంతోష్, మురళి, పరశురామ్, మహేశ్వరం నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో 'మన సద్దుల బతుకమ్మ సంబరాలు...

భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్ 19 : తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే "మన సద్దుల బతుకమ్మ సంబరాలు" భద్రాచలం బ్రహ్మకుమారీస్ శాఖ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా, నేత్రపర్వంగా జరిగాయి. నిర్వాహకులు బికె కృష్ణవేణి , భావన, అన్నపూర్ణ , బికె శ్రీనివాస్, బికె హరిబాబు మరియు వారి బృందం కార్యక్రమ ప్రాంగణాన్ని అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దారు. ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలంకరణతో పాటు, సద్దుల బతుకమ్మలను ఉంచేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక స్టాండ్‌నే అమ్మవారి రూపంలో భారీ బతుకమ్మగా రూపొందించడం కార్యక్రమానికే ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ మంత్రముగ్ధులను చేసింది. అంతేకాకుండా, చిన్నారి అక్షర చైత్య దేవీ అలంకరణలో దర్శనమిచ్చి ఆహూతులందరినీ అలరిస్తూ ఆధ్యాత్మిక, ఆత్మిక ఆనందాన్ని నింపింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు దంపతులు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు, పంచాక్షరయ్య, గోళ్ల భూపతి రెడ్డి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో సంబరాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా బికె కృష్ణవేణి మాట్లాడుతూ.. "ఈ పూల పండుగ మనకిచ్చే గొప్ప సందేశం ఏంటంటే---వివిధ రకాల పూలన్నీ కలిసి అందమైన బతుకమ్మగా మారినట్లే, మనమంతా కలిసిమెలిసి ఉండాలని, ఒకరికొకరు సుఖశాంతులను పంచాలని" తెలిపారు. ప్రతి ఒక్కరూ దివ్య గుణాలనే సుగంధాన్ని వ్యాపింపజేస్తూ, తమ తమ ఇళ్లను స్వర్గసీమగా మార్చుకోవాలని ఆమె ఆకాంక్షించారు.అనంతరం అతిథులు మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు, యువతులు లయబద్ధంగా చప్పట్లు కొడుతూ, భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పాటలు పాడుతూ ప్రాంగణాన్ని మార్మోగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పోటీల్లో న్యాయనిర్ణేతలుగా వ్యవహరించిన రాళ్ళబండి శ్రీదేవి, గోళ్ళ మంజుల గారు మరియు అడ్వకేట్ శారద ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలను ఎంపిక చేసి బహుమతులు వరుసగా. నర్మదా, ఈశ్వరి . రజిత, ప్రసన్న, రాధిక కి అతిథుల చేతుల మీదుగా అందజేశారు. అలాగే ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేసి నిర్వాహకులు అభినందించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు వాయనాలు ఇచ్చుపుచ్చుకుని, సద్దులను పంచుకోవడంతో సంబరాలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, నిర్వాహక బృందం సభ్యులు, మహిళలు, కాలనీవాసులు లో పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి..: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.

కేశంపేట,(క్రైమ్ మిర్రర్): గ్రామాలలో వీధి దీపాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, హైమాక్స్ లైట్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ తనవంతు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని పాపిరెడ్డిగూడెం, ఇప్పలపల్లి,ర్యాగతండా,దేవుని గుడి తండా, వేముల నర్వ, కేశంపేట గ్రామాలలో హెచ్ఎండిఏ నిధులతో ఏర్పాటు చేసిన ఐమాక్స్ లైట్లు సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాల అభివృద్ధియే ధ్యేయంగా ముందుకెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్,మాజీ అధ్యక్షుడు వీరేశం, నాయకులు జగదీశ్వర్, రమణ గౌడ్,భీమయ్య, కోడూరు రాములు,అంజయ్య,గ్యారసురేష్,శ్రీనాథ్, ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

సూరారంలో క్రికెట్ సంబరం..!!

బ్యాట్‌తో బాదుడు.. బంతితో హోరాహోరీ

విజేతగా హిట్‌మ్యాన్ 11 జట్టు..

యువ క్రీడాకారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఓడేటి లక్ష్మారెడ్డి ప్రోత్సాహం

గ్రామీణ క్రీడాభివృద్ధికి చేయూత.. యువతలో క్రీడా స్ఫూర్తి నింపే ప్రయత్నం

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభకు కొదవలేదు.. సరైన వేదిక, తగిన ప్రోత్సాహం లభిస్తే గ్రామీణ యువత సైతం తమ ప్రతిభతో సత్తా చాటగలరు. క్రీడలతో శారీరక దృఢత్వం పెరగడమే కాకుండా క్రమశిక్షణ, సమయపాలన, జట్టుగా పనిచేసే తత్వం, గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం అలవడుతుంది. ఇలాంటి క్రీడా స్ఫూర్తిని చాటుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలు క్రీడాభిమానుల్లో ఆసక్తిని పెంచాయి. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన ఈ పోటీల్లో కెప్టెన్ బుర్రి సాగర్ నాయకత్వంలోని హిట్‌మ్యాన్ 11 జట్టు విజేతగా నిలిచింది.

బ్యాట్, బంతితో క్రీడాకారుల ప్రతిభ

క్రికెట్ అంటే కేవలం ఆట మాత్రమే కాదు.. అది సమన్వయానికి, పట్టుదలకు, పోరాట పటిమకు ప్రతీక. మైదానంలో ప్రతి బంతి ఒక సవాలు.. ప్రతి పరుగు ఒక ముందడుగు.. ప్రతి వికెట్ జట్టుకు ఒక కీలక మలుపు. ఈ స్ఫూర్తితో క్రికెట్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు తమ ఆటతీరుతో ఆకట్టుకున్నారు. క్రికెట్‌పై ఆసక్తి ఉన్న యువతకు ఇలాంటి పోటీలు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి అవకాశాన్ని కల్పిస్తాయి. ఆటలో గెలుపు సాధించాలంటే వ్యక్తిగత ప్రతిభతో పాటు సహచరుల సహకారం, జట్టు వ్యూహం, సమయోచిత నిర్ణయాలు ఎంతో ముఖ్యమనే విషయాన్ని ఇలాంటి పోటీలు తెలియజేస్తాయి. సూరారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో హిట్‌మ్యాన్ 11 జట్టు విజేతగా నిలవడం ఆ జట్టు క్రీడాకారులకు సంతోషాన్ని అందించింది. కెప్టెన్ బుర్రి సాగర్ నాయకత్వంలో జట్టు విజయం సాధించడం ప్రత్యేకతను సంతరించుకుంది.

హిట్‌మ్యాన్ 11 విజయంతో క్రీడాకారుల్లో ఉత్సాహం

క్రీడల్లో విజయం సాధించాలంటే సాధన, పట్టుదలతో పాటు జట్టు సభ్యుల మధ్య సమన్వయం అవసరం. ప్రతి క్రీడాకారుడు తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించినప్పుడే జట్టు విజయానికి బాటలు పడతాయి. క్రికెట్‌లో బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాల్లో సమిష్టి కృషి విజయానికి కీలకం. హిట్‌మ్యాన్ 11 జట్టు విజయం స్థానిక క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపింది. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడల పట్ల ఆసక్తిని మరింత పెంచవచ్చు. భవిష్యత్తులో ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొనాలనే లక్ష్యంతో యువత ముందుకు సాగేందుకు గ్రామస్థాయి క్రీడా వేదికలు దోహదపడతాయి.

యువతకు ప్రోత్సాహం.. క్రీడలకు చేయూత

గ్రామీణ యువతలో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో అవసరం. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని యువకులకు క్రీడా అవకాశాలు కల్పించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చు. చదువుతో పాటు క్రీడలకు సమయం కేటాయించడం వల్ల యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుంది. ఈ నేపథ్యంలో సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఓడేటి లక్ష్మారెడ్డి క్రికెట్ పోటీలకు ప్రోత్సాహం అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా కార్యక్రమాలు కొనసాగేందుకు స్థానిక నాయకులు, యువత, గ్రామ పెద్దలు ముందుకు రావడం అవసరం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభించినప్పుడు వారు మరింత ఉత్సాహంతో తమ ప్రతిభను ప్రదర్శించే అవకాశం ఉంటుంది. యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామస్థాయిలో క్రీడా వాతావరణాన్ని బలోపేతం చేయడం వంటి అంశాలకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి. యువత తమ ఆసక్తి ఉన్న రంగాల్లో ముందుకు సాగేందుకు అవసరమైన వేదికలు కల్పించడంలో స్థానికంగా లభించే సహకారం కీలక పాత్ర పోషిస్తుంది.

నిర్వాహకుల కృషి అభినందనీయం

ఏ క్రీడా పోటీ విజయవంతంగా నిర్వహించాలన్నా నిర్వాహకుల కృషి ఎంతో ముఖ్యం. పోటీల నిర్వహణ, జట్ల సమన్వయం, ఆటగాళ్ల భాగస్వామ్యం వంటి అంశాల్లో నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సి ఉంటుంది. గ్రామస్థాయిలో క్రికెట్ పోటీలు నిర్వహించేందుకు ముందుకు రావడం ద్వారా యువతకు క్రీడా వేదికను కల్పించినట్లవుతుంది. సూరారంలో క్రికెట్ పోటీల నిర్వహణలో కుంభం సతీష్, గొడిశెల మనీష్, బండం నరేష్, కొత్తూరి శివ కీలకంగా వ్యవహరించారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న యువతను ఒకచోట చేర్చి పోటీలు నిర్వహించడంలో నిర్వాహకుల కృషి ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రామాల్లో క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల యువతకు వినోదంతో పాటు తమ ప్రతిభను పరీక్షించుకునే అవకాశం లభిస్తుంది. అలాగే గ్రామస్థుల మధ్య పరిచయాలు, స్నేహసంబంధాలు బలోపేతం కావడానికి దోహదపడుతుంది. ఈ దిశగా నిర్వాహకులు చేపట్టిన ప్రయత్నాలు గ్రామీణ క్రీడా సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలుగా నిలుస్తాయి.

గ్రామీణ క్రీడలకు మరింత ప్రోత్సాహం అవసరం

ప్రస్తుత కాలంలో క్రికెట్‌కు యువతలో విశేషమైన ఆదరణ ఉంది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ యువకులు క్రికెట్‌పై ఆసక్తి చూపుతున్నారు. సరైన అవకాశాలు లభిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడాకారులు ఎదిగే అవకాశం ఉంది. అయితే ప్రతిభను వెలికితీయడానికి క్రమం తప్పకుండా పోటీలు నిర్వహించడం, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం, అనుభవజ్ఞులైన వారి సూచనలు అందించడం ఉపయోగకరంగా ఉంటుంది. గ్రామస్థాయిలో నిర్వహించే పోటీలు యువతలో పోటీతత్వాన్ని పెంపొందించడంతో పాటు ఓటమి నుంచి పాఠాలు నేర్చుకుని మళ్లీ ప్రయత్నించే మనోధైర్యాన్ని అందిస్తాయి. క్రీడలు యువతకు క్రమశిక్షణ, సహనం, నాయకత్వ లక్షణాలను నేర్పుతాయి. జట్టు విజయం కోసం వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనపెట్టి సమిష్టిగా కృషి చేయాలనే భావనను పెంపొందిస్తాయి. అందువల్ల గ్రామాల్లో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.

విజేతలకు అభినందనలు.. నిర్వాహకులకు ప్రశంసలు

సూరారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో విజేతగా నిలిచిన హిట్‌మ్యాన్ 11 జట్టుకు అభినందనలు వెల్లువెత్తాయి. కెప్టెన్ బుర్రి సాగర్ నాయకత్వంలోని జట్టు విజయంతో క్రీడాకారుల్లో ఆనందం నెలకొంది. పోటీల నిర్వహణకు సహకరించిన నిర్వాహకుల కృషి కూడా ప్రశంసనీయంగా నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో యువతకు క్రీడా అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని క్రీడాభిమానులు ఆకాంక్షిస్తున్నారు. స్థానికంగా లభించే ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ యువ క్రీడాకారులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నారు. సూరారం క్రికెట్ పోటీలు చాటిన సందేశం ఒక్కటే.. యువతలో ప్రతిభ ఉంది.. దానికి సరైన వేదిక, ప్రోత్సాహం తోడైతే విజయాలు సాధ్యమే!

దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

జిన్నారంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: దుర్గమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆకాంక్షించారు. జిన్నారం మున్సిపల్ కేంద్రంలో దుర్గమ్మ ఉత్సవాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, అమ్మవారి కృపతో ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో సింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, వేణు రెడ్డి, బుక్క భాస్కర్, భరత్ గౌడ్, ప్రశాంత్ రెడ్డితో పాటు ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

రాజేంద్రనగర్‌లో ఆధ్యాత్మిక శోభతో శరన్నవరాత్రి ఉత్సవాలు

దుర్గామాత మండపాలను సందర్శించి, శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి

గండిపేట,(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గామాత పూజా మండపాలను సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మండపాల నిర్వాహకులు, అర్చకులు ఆయనకు ఘనస్వాగతం పలికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం మైలార్‌దేవ్‌పల్లి ఓల్డ్ విలేజ్‌లో అత్యంత ఘనంగా నిర్వహించిన శ్రీ శివపార్వతుల కల్యాణ మహోత్సవంలో కార్తీక్ రెడ్డి దంపతులు ప్రత్యేకంగా పాల్గొన్నారు. ఈ దివ్య వేడుకలో స్వామి, అమ్మవార్ల మంగళ స్వరూపాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పట్లోళ్ల కార్తీక్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, పార్టీ ముఖ్య నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు అక్కెం కృష్ణ, రాము గౌడ్, గుమ్మడి కుమార్, నోముల రాము యాదవ్, మైసి రెడ్డి, మైలార్ దేవ్ పల్లి డివిజన్ యువజన అధ్యక్షులు అక్కెం రఘు యాదవ్, రాజేష్ యాదవ్, రావుల భాస్కర్, శ్యామ్, రమేష్, లక్ష్మమ్మ, అరుణ రెడ్డి, ఏర్వసరిత మహేష్ నేత, చింటూ, భాస్కర్ నేత, మలేష్ నేత, సునీల్, మల్లేష్, సింహాద్రి, సంతు, బలరాజ్, అశోక్ కుమార్, నరేష్, రిషి తదితర నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీలో వైభవంగా శరన్నవరాత్రులు

శ్రీ రాజ్యలక్ష్మి అలంకారంలో అమ్మవారి దివ్య దర్శనం

గండిపేట(క్రైమ్ మిర్రర్): ముచ్చింతల్‌లోని స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ ప్రాంగణం (సమతాక్షేత్రం)లో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక శోభతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు అమ్మవారు శ్రీ రాజ్యలక్ష్మి అలంకారంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. అమ్మవారి అలంకరణను దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా వేద పండితులు లోకకల్యాణం, సర్వవిఘ్నాల నివారణను ఆకాంక్షిస్తూ శాస్త్రోక్తంగా విష్వక్సేనేష్టి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక అర్చనలు, పూజా కార్యక్రమాలు చేపట్టారు. వేద మంత్రోచ్చారణలు, భక్తి కార్యక్రమాలతో సమతాక్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అమ్మవారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని పండితులు ఆకాంక్షించారు. శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని అందిస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజూ అమ్మవారు వివిధ అలంకారాల్లో దర్శనమిస్తుండటంతో భక్తులు విశేషంగా పూజల్లో పాల్గొంటున్నారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు సమతాక్షేత్రంలో శాస్త్రోక్తంగా శమీ పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. భక్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

మార్కండేయ నగర్‌లో దుర్గామాతను దర్శించుకున్న పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

బతుకమ్మ సంబరాల్లో మహిళలతో కలిసి సందడి

గండిపేట(క్రైమ్ మిర్రర్): దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మార్కండేయ నగర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారి మండపాన్ని బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కాలనీవాసులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తర్వాత శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం పక్కన ఉన్న బతుకమ్మ ఘాట్‌కు చేరుకున్న కార్తీక్‌రెడ్డి అక్కడ మహిళలు నిర్వహిస్తున్న బతుకమ్మ సంబరాల్లో కొద్దిసేపు పాల్గొన్నారు. మహిళలతో కలిసి వేడుకల్లో సందడి చేశారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా సంబరాలు నిర్వహించారు. పండుగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో కార్తీక్‌రెడ్డి పాల్గొనడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు ఉత్సాహంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా స్థానికులతో నాయకులు మమేకమై పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం అధ్యక్షులు గద్దె కృష్ణ, సత్యసాయి పొదుపు సంఘం అధ్యక్షులు పగిడిమర్రి సూర్యనారాయణ, కాలనీ అధ్యక్షుడు వీడెం రమేష్, ప్రధాన కార్యదర్శి కోట శ్యామ్, మామిడిశెట్టి శ్రీనివాస్, ముషం నరేష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే యువ నాయకులు యాదగిరి భాస్కర్, ఎస్. మల్లేష్, రావుల నవీన్, భానుచందర్ రెడ్డి, ఉడుత సురేష్, విజయ్, శివ, లాలిప్, వెంకట్, బాలాజీ, నరేష్, మహేష్ రమేష్‌తో పాటు బీఆర్ఎస్ కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్, ధర్మారెడ్డి, యాదయ్య, మైలర్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అక్కెం రఘు యాదవ్, మైసిరెడ్డి, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.



మృత్యువును జయించిన పసికందు.. మంచిర్యాలలో అద్భుతం

ఎనిమిదో నెలలో కేవలం 800 గ్రాముల బరువుతో జననం

పుట్టిన వెంటనే ఆగిపోయిన గుండె స్పందన.. సీపీఆర్‌తో ప్రాణం పోసిన వైద్యులు

25 రోజుల ఎన్ఐసీయూ పోరాటం తర్వాత ఆరోగ్యంగా ఇంటికి

మంచిర్యాల, అక్టోబర్ 19 (క్రైమ్ మిర్రర్): వైద్యరంగంలో మరో అద్భుతం ఆవిష్కృతమైంది. పుట్టిన వెంటనే గుండె స్పందన నిలిచిపోయి ప్రాణాలు కోల్పోయే అంచున ఉన్న ఓ నవజాత శిశువు.. వైద్యుల సమయస్ఫూర్తి, అంకితభావంతో పునర్జన్మ పొందింది. ఎనిమిదో నెలలోనే, కేవలం 800 గ్రాముల బరువుతో జన్మించిన ఆ పసికందు.. 25 రోజుల పాటు ఎన్ఐసీయూలో మృత్యువుతో పోరాడి పూర్తి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయింది. మంచిర్యాలలోని మల్లికార్జున చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చోటుచేసుకున్న ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది.

క్షణాల వ్యవధిలో స్పందించి..

కవలల్లో ఒకరైన ఈ ఆడశిశువు తల్లి గర్భంలోనే తీవ్ర ఇబ్బందికి గురికావడంతో.. అత్యవసరంగా సిజేరియన్ చేయాల్సి వచ్చింది. పుట్టిన వెంటనే చిన్నారిలో ఎలాంటి గుండె స్పందన కనిపించలేదు. పూర్తిగా ప్రాణం లేని స్థితిలో ఉన్న ఆ పసికందును చూసి కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. అయితే ఆ అత్యవసర సమయంలో వైద్యులు ఏమాత్రం తడబడలేదు. డాక్టర్ శ్రీనివాస్ వెంటనే స్పందించి శిశువు శ్వాసనాళంలో ట్యూబ్ అమర్చి, శ్వాసనందిస్తూ అత్యవసర పునరుజ్జీవన (సీపీఆర్) చర్యలు చేపట్టారు. వైద్యుల వేగవంతమైన ప్రయత్నాలు ఫలించి, కొద్దిసేపటికే శిశువులో గుండె స్పందన తిరిగి వచ్చింది. ఆ క్షణంలో వైద్యులు అందించిన తక్షణ చికిత్స చిన్నారికి నూతన జీవితాన్ని ప్రసాదించిందని, ఆ సమయానికి వైద్యం అందకపోతే పసికందు ప్రాణాలతో ఉండేది కాదని వైద్యులు తెలిపారు.



ఎన్ఐసీయూలో 25 రోజుల పోరాటం..

ప్రాణాపాయం నుంచి బయటపడినప్పటికీ, కేవలం 800 గ్రాముల బరువు ఉండటంతో ఆ తరువాతి 25 రోజుల పాటు చిన్నారి ఎన్ఐసీయూలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంది. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణలో ఉంచి చిన్నారికి అత్యుత్తమ చికిత్సనందించారు. వైద్యుల శ్రమ ఫలితంగా చిన్నారి క్రమంగా కోలుకుని, ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో ఎట్టకేలకు డిశ్చార్జ్ చేశారు.

మా బిడ్డకు పునర్జన్మ లభించింది: తల్లిదండ్రులు

"పుట్టిన క్షణంలో ప్రాణాలు లేని మా బిడ్డకు వైద్యులు పునర్జీవం పోసి తిరిగి మా చేతుల్లోకి తీసుకువచ్చారు. పుట్టినప్పటి నుంచి ప్రాణాల కోసం పోరాడిన మా చిన్నారిని ఇప్పుడు ఆరోగ్యంగా ఇంటికి తీసుకెళ్తుండటం మాకు పునర్జన్మ లభించినంత ఆనందంగా ఉంది" అంటూ తల్లిదండ్రులు భావోద్వేగంతో కంటతడి పెట్టారు. తమ బిడ్డ ప్రాణాలు కాపాడిన డాక్టర్ శ్రీనివాస్‌కు, ఆసుపత్రి వైద్య బృందానికి, నర్సింగ్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సద్దుల బతుకమ్మ

హాజరైన పార్లమెంటు సభ్యులు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మహేశ్వరం జిల్లెలగూడ 59వ డివిజన్ జిల్లెలగూడలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణమ్మ , చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి, 59వ డివిజన్ అధ్యక్షులు సిద్దాల శ్రీనివాస్ విచ్చేయడం జరిగింది. అన్ని కాలనీల మహిళాలు కుటుంబ సమేతంగా బతుకమ్మ లతో పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా డికే అరుణమ్మ, కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఫెడరేషన్ అఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మా రెడ్డి, మల్లారెడ్డి మహిళా కార్యవర్గ సభ్యులు కలసి ఇంత పెద్ద ఎత్తున పల్లెటూరి వాతావరణంలో ఎలా జరుపుకుంటారో ఆలా ఇక్కడ గాయత్రి నగర్ కాలనిలో ఏర్పాటుచేసి భారీగా ఇన్ని కుటుంబాలను ఒక్క దగ్గర చేర్చి మీతో బతుకమ్మ పండగను జరుపుకుంటున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఫెడరేషన్ సెక్రటరీ నర్సింహ్మారెడ్డి మాట్లాడుతు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన ఫెడరేషన్ కమిటీ సభ్యులు జై శ్రీ, మాలతి రెడ్డి, సునీత రెడ్డి, పద్మావతి, రజనీ తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

లార్‌దేవ్‌పల్లిలో వైభవంగా శ్రీ జీన్ మాత నిశాన్ శోభాయాత్ర

ఏడో వార్షికోత్సవం సందర్భంగా చంద్రాయణగుట్ట ఆలయం వరకు భక్తుల పాదయాత్ర

ముఖ్య అతిథిగా పాల్గొన్న కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో శ్రీ జీన్ మాత ఏడో వార్షికోత్సవ నిశాన్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. 'జీన్ మై కే లాడ్లే, హైదరాబాద్' ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి నామస్మరణతో భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. స్థానిక దుర్గానగర్‌లోని కిషోర్ సింగర్ నివాసం వద్ద నుంచి ప్రారంభమైన నిశాన్ శోభాయాత్ర దీపాలు, గుర్రపు బగ్గీతో ప్రత్యేక ఆకర్షణగా సాగింది. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణ మధ్య యాత్ర ముందుకు సాగి చంద్రాయణగుట్టలోని శ్రీ జీన్ మాత మందిరానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు భజనలు, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నింపారు. ప్రముఖ భజన్ గాయకులు కిషోర్ తోష్నివాల్, అంశుల్ కొఠారి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళలు, యువకులు, స్థానిక భక్తులు ఉత్సాహంగా పాదయాత్రలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలకు కాటేదాన్ డివిజన్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందించడంతో పాటు భక్తి భావాన్ని, సత్సంప్రదాయాలను పరిరక్షించేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. శ్రీ జీన్ మాత అమ్మవారి దివ్య ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నోముల రాము యాదవ్, కొంపల్లి జగదీష్ నేత, నరేష్ అగర్వాల్, చికెన్ రాజు, రామస్వామి, జగదీష్ అగర్వాల్, మల్లేష్ నేత, శ్యామ్ సుందర్ తదితరులతో పాటు స్థానిక భక్తులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తిశ్రద్ధల మధ్య సాగిన ఈ నిశాన్ శోభాయాత్రతో మైలార్‌దేవ్‌పల్లి, చంద్రాయణగుట్ట ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక

జోనల్ కమిషనర్‌ను కలసిన సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు

కాలనీలో నూతన పార్క్, కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి

జీహెచ్ఎంసీ పారిశుధ్య సిబ్బంది సంఖ్యను పెంచి, స్వచ్ఛతను పెంపొందించాలని కోరిన వైనం

100 ఫీట్ల రహదారిలో 'వాకింగ్ స్ట్రీట్', వీధిదీపాల పునరుద్ధరణ, ఫుట్‌పాత్ నిర్మాణాలపై సుదీర్ఘ చర్చ

సానుకూలంగా స్పందించిన రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీని మోడల్ కాలనీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కాలనీ సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ సొసైటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. రమేష్ ముదిరాజ్ నేతృత్వంలోని కమిటీ ప్రతినిధి బృందం రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి, కాలనీలో నెలకొన్న పలు మౌలిక సమస్యలపై సమగ్రమైన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రస్తుతం కాలనీలో అంతర్గత రహదారుల నిర్మాణం చివరి దశకు చేరుకుందని వివరించారు. కాలనీవాసులు, చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యకరమైన సమయం కోసం నూతనంగా పార్కు,

అలాగే సామాజిక శుభకార్యాలు జరుపుకోవడానికి వీలుగా కమ్యూనిటీ హాల్‌ను కేటాయించాలని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా జీహెచ్ఎంసీ పరిధిలోకి వచ్చినప్పటికీ కాలనీ వైశాల్యానికి తగినట్లుగా పారిశుధ్య కార్మికులు (జీహెచ్ఎంసీ క్లీనింగ్ సిబ్బంది) లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వెంటనే సిబ్బంది సంఖ్యను (లేబర్ స్ట్రెంత్) పెంచి క్రమం తప్పకుండా శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే 100 ఫీట్ల విస్తారమైన రహదారిని వాకింగ్ స్ట్రీట్‌గా అభివృద్ధి చేయాలని, కాలనీ అంతటా వెలుగులు నింపేందుకు కొత్త వీధిదీపాలను అమర్చడంతో పాటు, పాడైన పాత లైట్లకు త్వరితగతిన రిపేర్లు చేపట్టాలని స్పష్టం చేశారు. ప్రధాన రహదారి వెంట పాదచారులు సురక్షితంగా ప్రయాణించేందుకు ఇరువైపులా ఫుట్‌పాత్ (ప్లాట్‌ఫామ్) నిర్మాణం పూర్తి చేయాలని, రహదారి మధ్యలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని కోరారు. కాలనీ ప్రతినిధి బృందం నివేదించిన అంశాలపై జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి అత్యంత సానుకూలంగా స్పందించారు. లక్ష్మీగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచేందుకు, మౌలిక సదుపాయాల కల్పనకు తగిన ప్రణాళికతో ముందడుగు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలన జరిపి తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. రమేష్ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్స్ విజయలక్ష్మి మిశ్రా, ముత్యాల వినోద్ కుమార్, జనరల్ సెక్రటరీ తాడంకి కిషోర్ బాబు, కమిటీ సభ్యులు జానకిరామ్ తదితర సొసైటీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి జోనల్ కమిషనర్ తక్షణమే స్పందించడం పట్ల కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. తల్లి మృతి

టైరు పేలి ఆగిన మినీ ట్రక్కును వెనుక నుంచి ఢీకొన్న కారు

కుమారుడికి గాయాలు.. అపోలో ఆసుపత్రికి తరలింపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)పై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. తుక్కుగూడ నుంచి శంషాబాద్ వైపు వెళ్లే మార్గంలో సోమవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమగోదావరి జిల్లా భీమవరానికి చెందిన యమిజాల నాగ సూర్య సుందరి (65), తన కుమారుడు యమిజాల సూర్యనారాయణమూర్తి (37)తో కలిసి హ్యుందాయ్ ఐ10 కారులో ప్రయాణిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం సమయంలో ఓఆర్ఆర్‌పై 130o700 కిలోమీటర్ వద్దకు చేరుకోగా, సిమెంట్ లోడుతో వెళ్తున్న అశోక్ లేలాండ్ మినీ ట్రక్కు టైరు అకస్మాత్తుగా పేలడంతో రోడ్డుపై నిలిచిపోయింది. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వస్తున్న ఐ10 కారు అదుపుతప్పి మినీ ట్రక్కును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు ముందు భాగం దెబ్బతినగా, కారులో ఉన్న నాగ సూర్య సుందరి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందారు. కారు నడుపుతున్న ఆమె కుమారుడు సూర్యనారాయణమూర్తికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం అపోలో ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో రెండు వాహనాలు దెబ్బతిన్నాయి. మృతురాలు గృహిణి కాగా, గాయపడిన సూర్యనారాయణమూర్తి అధ్యాపకుడిగా పనిచేస్తున్నట్లు తెలిసింది. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బైరాగిగూడ వై జంక్షన్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

తలారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా వేడుకలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలు రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ హైదర్‌షాకోట్ 123వ డివిజన్ పరిధిలోని బైరాగిగూడ వై జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సంబరాల్లో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. పండుగ వాతావరణంలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ వేడుకలు స్థానికంగా పండుగ శోభను తీసుకొచ్చాయి. మహిళలంతా ఐకమత్యంతో పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతి ఆరాధనకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, కమిటీ సభ్యులు విక్కీ, రవి, శ్రీనివాస్ చారి, కట్ట సాయిబాబా, రాము తదితరులు పాల్గొన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ సంబరాలను విజయవంతం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు

ఏటీఎం చోరీ కేసు ఛేదన

రాజస్థాన్‌కు చెందిన నిందితుడి అరెస్ట్.. మరో నలుగురు పరారీ

గ్యాస్ కట్టర్, సిలిండర్, కారు, బైక్, నగదు స్వాధీనం.. రూ.1.84 లక్షల విలువైన సొత్తు పట్టివేత

గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్ ప్రాంతంలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎంలో గ్యాస్ కట్టర్‌తో కోత పెట్టి నగదు దోచుకున్న కేసును కమిషనర్ టాస్క్‌ఫోర్స్ శంషాబాద్ జోన్ పోలీసులు ఛేదించారు. శంషాబాద్ పోలీసులతో పాటు రాజస్థాన్ పోలీసుల సహకారంతో రాజస్థాన్‌కు చెందిన రషీద్ అలియాస్ కాకూ అలియాస్ యూసుఫ్ అలియాస్ కేకే (34)ను అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.4,500 నగదు, ఒక శాంత్రో కారు, ఒక బజాజ్ పల్సర్ బైక్, గ్యాస్ కట్టర్, పరికరాలు, గ్యాస్ సిలిండర్, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ.1,84,500గా పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని తెలిపారు. శంషాబాద్‌జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. రాజేష్ వివరాల ప్రకారం.. అక్టోబర్ 6 తెల్లవారుజామున 3.28 గంటల సమయంలో శంషాబాద్ పరిధిలోని సాతంరాయి యాక్సిస్ బ్యాంకు శాఖలో ఉన్న నగదు డిపాజిట్ యంత్రం (సీడీఎం) వద్ద అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు ముంబైలోని బ్యాంకు కమాండ్ సెంటర్ నుంచి అలర్ట్ వచ్చింది. దీంతో బ్యాంకు శాఖాధికారి డొమ్మేటి అనిల్ వెంటనే పోలీసులకు 100/112 ద్వారా సమాచారం అందించారు. సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, గుర్తుతెలియని వ్యక్తులు గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం యంత్రాన్ని కోసి నగదు దోచుకున్నట్లు గుర్తించారు. నిందితులు చోరీకి ముందు సీసీటీవీ కెమెరాలపై పెయింట్ స్ప్రే చేసి, అలారం వ్యవస్థకు సంబంధించిన వైర్‌ను కూడా కత్తిరించినట్లు పోలీసులు గుర్తించారు. నగదు లెక్కించగా రూ.7,40,200 కొరత ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఘటనపై శంషాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజస్థాన్‌కు చెందిన రషీద్‌కు గతంలో ఏటీఎం చోరీల్లో పాల్గొన్న అనుభవం ఉన్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. తన సహచరులతో కలిసి హైదరాబాద్‌లో ఏటీఎం చోరీ చేయాలని పథకం రూపొందించినట్లు పేర్కొన్నారు. నేరానికి సుమారు నెల రోజుల ముందే రషీద్, మరో నిందితుడు షంషుద్దీన్ లారీలో గ్యాస్ కట్టింగ్ పరికరాలు, పెయింట్ స్ప్రే తీసుకొచ్చి పహాడీషరీఫ్ ప్రాంతంలోని పొదల్లో దాచినట్లు

విచారణలో వెల్లడైందని తెలిపారు. ఆ తర్వాత రషీద్‌తో పాటు సోహైల్, ఫైజాన్ అలియాస్ అయాన్, రెహాన్ అలియాస్ జాంగీ హైదరాబాద్‌కు చేరుకుని ముందుగా దాచిన పరికరాలను తీసుకున్నట్లు పోలీసులు వివరించారు. చోరీకి ఉపయోగించేందుకు తొలుత ఓ ద్విచక్ర వాహనాన్ని, అనంతరం శాంత్రో కారును దొంగిలించినట్లు ఆరోపించారు. శంషాబాద్ ప్రాంతంలోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎంను లక్ష్యంగా చేసుకున్న నిందితులు పథకం ప్రకారం రంగంలోకి దిగారు. ఫైజాన్ సీసీటీవీ కెమెరాలపై పెయింట్ స్ప్రే చేయగా, రషీద్ అలారం వ్యవస్థను నిర్వీర్యం చేసినట్లు పోలీసులు తెలిపారు. సోహైల్, రెహాన్ గ్యాస్ కట్టర్‌తో ఏటీఎం యంత్రాన్ని కోసి నగదు ట్రేలను బయటకు తీసి కారులో పెట్టుకున్నట్లు వెల్లడించారు. చోరీ అనంతరం నిందితులు పటాన్‌చెరు వైపు వెళ్లి కారును వదిలేసినట్లు పోలీసులు తెలిపారు. అక్కడి నుంచి జహీరాబాద్, నాందేడ్, అమరావతి, అకోలా, ఇండోర్, కోటా మీదుగా రాజస్థాన్‌కు చేరుకుని వేర్వేరు ప్రాంతాలకు వెళ్లిపోయినట్లు విచారణలో తేలిందన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా టాస్క్‌ఫోర్స్ పోలీసులు సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా రికార్డులను విశ్లేషించారు. ఈ క్రమంలో శంషాబాద్‌లోని గొల్లపల్లి ఎక్స్ రోడ్స్ వద్ద రషీద్ ఉన్నట్లు గుర్తించారు. పోలీసులు అతడిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లగా తప్పించుకునేందుకు ప్రయత్నించినప్పటికీ పట్టుకున్నట్లు తెలిపారు. విచారణలో ఏటీఎంలో దోచుకున్న నగదును నిందితులు స్లీపర్ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో పంచుకున్నట్లు రషీద్ వెల్లడించాడని పోలీసులు పేర్కొన్నారు. తన వాటాగా రూ.90,000 తీసుకున్నానని, అందులో రూ.85,500 వ్యక్తిగత ఖర్చులకు వినియోగించినట్లు చెప్పాడని తెలిపారు. ప్రస్తుతం అతడి వద్ద లభించిన నగదు రూ.4,500గా పేర్కొన్నారు. అరెస్టయిన రషీద్, అతడి సహచరులపై మూడు కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. రషీద్‌పై గతంలో వివిధ ప్రాంతాల్లో 46 కేసులు నమోదైనట్లు పోలీసులు వెల్లడించారు. గురుగ్రామ్, ఢిల్లీ, ఫరీదాబాద్, రేవారీ తదితర ప్రాంతాల్లో దొంగతనాలు, ఇళ్లలో చోరీలు, ఆయుధ చట్టం కింద కేసులు సహా పలు కేసులు ఉన్నట్లు తెలిపారు. 2009 నుంచి 2025 వరకు నమోదైన కేసుల వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న సోహైల్, ఫైజాన్ అలియాస్ అయాన్, రెహాన్ అలియాస్ జాంగీ, షంషుద్దీన్‌లను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. వారి ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోందని, దర్యాప్తు ఇంకా పూర్తికాలేదని పోలీసులు స్పష్టం చేశారు. పోలీసు కమిషనర్, అదనపు పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో ఈ కేసు ఛేదన చేపట్టినట్లు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డీసీపీ కె.ఎస్.రావు, శంషాబాద్ ఏసీపీ వి.శ్రీకాంత్ గౌడ్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ డి.కృష్ణమోహన్, రాజేంద్రనగర్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ కె.రవి, శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ బి.సంజీవులు, డీఐ పి.పవన్, ఎస్ఐలు ఎన్.నర్సింగరావు, కె.మాన్సూర్ అలీ, ఎస్.శేషు, టాస్క్‌ఫోర్స్ మరియు శంషాబాద్ పోలీసు సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

చండూరు మార్కండేయ ఆలయంలో శ్రీ మహిషాసుర మర్ధిని రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఇక్కత్ పట్టు చీరెను సమర్పించిన గంజి వెంకటేశం-కవిత దంపతులు

చండూరు,క్రైమ్ మిర్రర్: చండూరు మార్కండేయ ఆలయంలో జరుగుతున్న శ్రీ రాజరాజేశ్వరి మాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిదో రోజు సోమవారం అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏలె మహేష్ - మానస మరియు ఏలే శ్రవణ్ - స్రవంతి దంపతులు. మాస్టర్ వీవర్ గంజి వెంకటేశం-కవిత దంపతులు అమ్మవారికి ఇక్కత్ పట్టు చీరెను సమర్పించారు. అన్నదాన వితరణకు సహకరించిన వారు చెరుపల్లి భిక్షమయ్య-శోభ దంపతులు, వారి కుమార్తె డా. హరిణి.కంకణదారులకు అన్నప్రసాద దాత కర్నాటి విద్యాసాగర్-కరుణశ్రీ దంపతులు. నిత్య పులిహోర దాత జూలూరు కృష్ణయ్య-పద్మ దంతపులు. ఇక్కత్ చీరల దాతలు గంజి యాదగిరి-యశోద,జూలూరు ఆంజనేయులు-పద్మ, జూలూరు శ్రీనివాసులు-సునీత, చిలుకూరి శ్రీనివాసులు-రాధిక, పగిడిమర్రి శ్రీనివాసులు-జయలక్ష్మి, చిలుకూరి నర్సింహ్మా-లక్ష్మమ్మ, చెరపల్లి అంజయ్య-యాదమ్మ, కలిమికొండ మహేష్-గిరిజ, పద్మావతి హాండ్లూమ్స్(యేశాల హరీష్.నవరాత్రిలలో నిత్యపూల దండల దాతలు గుర్రం భిక్షమయ్య, కోమటి వీరేశం, అర్చక దాత పాల్వాయి స్రవంతిరెడ్డి,హోమ సామగ్రి దాత కోడి వెంకటేశం-కళమ్మ, పూజా సామాగ్రి దాత జూలూరు శేఖర్-వరలక్ష్మి, అమ్మవారికి నిత్య లడ్డూల దాతలు ఏలె శ్రీనివాసులు, కోడి శివశంకర్‌వస్తురూపేణ దాతలు కటకం రమేష్, ఏలె

శ్రీనివాసులు, జూలూరు వెంకటేశం, పూజా కార్యక్రమంలో పాల్గొను భక్తులు ఉత్సవ కమిటీ వద్ద పేరు నమోదు చేసుకోవాలని ఆలయ ఛైర్మన్ రావిరాల నగేష్ తెలిపారు. అలాగే అమ్మవారి చీరల వేలం పాటలో ఆసక్తి గల భక్తులు తమ పేరును ఫోన్ నెం. 9985041123, 8885440002, 9885751117, 8142246328లకు సంప్రదించాలని తెలిపారు.

మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ నేత తోకల శ్రీనివాస్‌రెడ్డి

గండిపేట(క్రైమ్ మిర్రర్): దేవీ శరన్నవరాత్రులు, దసరా ఉత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ హౌసింగ్ బోర్డు కాలనీల్లో బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. బీజేపీ మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, స్థానిక మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నవరాత్రుల చివరి రోజు సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ సందడి చేశారు. దాండియా వేడుకల్లోనూ ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం వివిధ అమ్మవారి మండపాలను సందర్శించిన తోకల శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత జాగరణ, హారతి కార్యక్రమాల్లో పాల్గొని భక్తులను, స్థానిక ప్రజలను పలకరించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ,



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించిన మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలను అభినందించారు. వేడుకల విజయవంతానికి సహకరించిన స్థానిక యువ నాయకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. బతుకమ్మ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజల జీవితాల్లో సిరిసంపదలు, శాంతి సౌభాగ్యాలు నిండాలని కోరుకున్నారు. ప్రజలందరికీ ముందస్తుగా విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు అడికె జనార్ధన్, బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, దుర్గేష్, నికేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి పాల్గొన్నారు. మహిళా నాయకులు జ్యోతి, సుధా, పూర్ణ, భవ్య, శిరీష, మాధవి, లక్ష్మి, అంజమ్మతో పాటు మాతా రాణి సమాజ్ హౌసింగ్ బోర్డు కమిటీ సభ్యులు బోల మోడీ, మురారి చౌదరి, పాండే, కేశవ్, సూరత్ సింగ్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

అక్టోబర్ 25, 26 తేదీల్లో ఛలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయండి

సీఐటీయూ గండిపేట మండల కమిటీ పిలుపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఛలో హైదరాబాద్--మల్టిపుల్ డేస్ మహాధర్నాను విజయవంతం చేయాలని మున్సిపల్ కార్మికులకు నాయకులు పిలుపునిచ్చారు. గండిపేట మండల సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి మున్సిపల్ కార్మికుల సమావేశం సీఐటీయూ నాయకుడు పుల్లారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి జీహెచ్ఎంసీ యూనియన్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, కార్యదర్శి జనార్దన్‌రెడ్డి హాజరై కార్మికుల సమస్యలపై ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కార్మికుల హక్కుల పరిరక్షణ, వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత వంటి కీలక అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కనీస వేతనాన్ని నెలకు రూ.42 వేలకు పెంచాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేసి కార్మికుల ప్రయోజనాలను కాపాడాలని స్పష్టం చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని నాయకులు విమర్శించారు. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా పారిశుద్ధ్యం, ఇతర మున్సిపల్ సేవల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి శ్రమకు తగిన వేతనాలు చెల్లించాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని, విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన, అనారోగ్యంతో పనిచేయలేని స్థితికి చేరుకున్న కార్మికుల కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. యూనివర్సిటీ ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు అమలు చేయాలని కూడా డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సంఘటిత పోరాటం అవసరమని నాయకులు పేర్కొన్నారు. కార్మికుల హక్కులను సాధించుకునేందుకు నిర్వహిస్తున్న మహాధర్నాలో గండిపేట మండలం, నార్సింగి పరిధిలోని మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 25, 26 ధర్నా చౌక్, ఇందిరా పార్క్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఈ సమావేశంలో మున్సిపల్ కార్మికులు తమ సమస్యలను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సీఐటీయూ నిరంతరం పోరాటం చేస్తుందని నాయకులు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు: బీజేపీ అభ్యర్థిగా పీఆర్‌టీయూ నేత భిక్షం గౌడ్ పేరు దాదాపు ఖరారు

ఖమ్మం-వరంగల్-నల్గొండ ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ అభ్యర్థి దాదాపు ఖరారు

పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్ వైపే పార్టీ మొగ్గు

ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూ నెట్‌వర్క్‌పై బీజేపీ ఆశలు



తెలంగాణలో జరగనున్న ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి బీజేపీ తన అభ్యర్థిని దాదాపుగా ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ (పీఆర్‌టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగళి భిక్షం గౌడ్‌ను బరిలోకి దించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం. విశ్వసనీయ వర్గాల ప్రకారం, ఇటీవల పీఆర్‌టీయూ సీనియర్ నేతలు ఢిల్లీతో పాటు రాష్ట్రస్థాయిలోని బీజేపీ ముఖ్య నేతలతో చర్చలు జరిపారు. ఈ నెలాఖరులో ప్రభుత్వ సర్వీస్ నుంచి పదవీ విరమణ చేయనున్న భిక్షం గౌడ్, ఆ తర్వాత పూర్తిస్థాయి రాజకీయాల్లోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నారు.ఉపాధ్యాయులు, పట్టభద్రుల్లో పీఆర్‌టీయూకు ఉన్న బలమైన నెట్‌వర్క్‌ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఈ స్థానంలో గెలుపు అవకాశాలను మెరుగుపరుచుకోవాలని బీజేపీ భావిస్తోంది. భిక్షం గౌడ్‌తో పాటు మరికొందరి పేర్లను కూడా పార్టీ పరిశీలించినప్పటికీ, ఆయన వైపే అధిష్ఠానం మొగ్గుచూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. మిగిలిన ఎమ్మెల్సీ స్థానాలకు కూడా అభ్యర్థులపై కసరత్తు చేస్తున్న బీజేపీ, త్వరలోనే అధికారికంగా పేర్లను ప్రకటించనుంది.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు

ఖమ్మం జిల్లా ప్రజలందరికీ విజయదశమి పర్వదినం శుభాకాంక్షలు

సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా ప్రజలందరికీ సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు సంతోషాలు విజయాలు నింపాలని ఆకాంక్షిస్తున్నాను. అమ్మవారి ఆశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ప్రతి కుటుంబంలో శాంతి సౌభాగ్యం వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ విజయదశమి పర్వదినం ప్రతి ఒక్కరికీ విజయాలను అందించి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలందరికీ వారి కుటుంబ సభ్యులందరికీ మరోసారి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

భారతి నగర్ డివిజన్‌లో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన వెన్నవరం ఆదర్శ్ రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: భారతి నగర్ డివిజన్‌లో దేవి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని ఎల్ఐజీ కాలనీలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి వెన్నవరం ఆదర్శ్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషం నిండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే అన్నమయ్య ఎన్‌క్లేవ్‌లో నిర్వహించిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో ప్రముఖ సినీ దర్శకుడు హరీశ్ శంకర్ పాల్గొని భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జగన్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయండి: ఈసీకి వైసీపీ వినతి

22 మున్సిపాలిటీల్లో ఎన్నికలు వాయిదా వేయాలని ఈసీని కోరిన వైసీపీ

టీడీపీ దాడులతో నామినేషన్లు వేయలేకపోయామని ఆరోపణ

రాష్ట్రంలోని 22 పట్టణ స్థానిక సంస్థల్లో కొత్తగా నామినేషన్లు స్వీకరించాలని లేదా ఎన్నికలను వాయిదా వేయాలని వైసీపీ నేడు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని (ఎస్ఈసీ) కోరింది. అధికార టీడీపీ దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ తమ అభ్యర్థులను నామినేషన్లు వేయనీయకుండా అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ నేతల బృందం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, నారాయణమూర్తి తదితరులు కమిషనర్‌ను కలిసి దాడులకు సంబంధించిన వీడియో ఆధారాలతో కూడిన పెన్‌డ్రైవ్‌ను, మూడు వినతిపత్రాలను సమర్పించారు. అనంతరం అప్పిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ఓటమి భయంతోనే టీడీపీ కార్యకర్తలు తమ నామినేషన్ పత్రాలను చించివేశారని, కొన్నిచోట్ల పోలీసులు వారికి సహకరించగా, మరికొన్ని ప్రాంతాల్లో పోలీసులే స్వయంగా పత్రాలను లాక్కున్నారని ఆరోపించారు.

అంగన్వాడీ సిబ్బందికి "పట్టుచీరలు" పంపిణీ చేసిన మాద్రి జైపాల్

పాల్గొన్న ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: దసరా పండుగను పురస్కరించుకుని అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆయాలకు పట్టుచీరలను పంపిణీ చేశారు. పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ మాద్రి జైపాల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పండుగ వేళ అంగన్వాడీ సిబ్బందికి పట్టుచీరలను అందజేసి వారిలో ఆనందాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని సిబ్బందికి పట్టుచీరలను పంపిణీ చేశారు. దసరా పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఇలాంటి పండుగలు ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఆత్మీయతను పెంపొందిస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు చిన్నారుల సంరక్షణ, ప్రాథమిక విద్యతో పాటు గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. అలాగే ఏఎన్ఎంలు, ఆయాలు ప్రజలకు వివిధ సేవలు అందిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు. వారి సేవలను గుర్తిస్తూ పండుగ సందర్భంగా పట్టుచీరలు పంపిణీ చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. మాద్రి జైపాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం అంగన్వాడీ సిబ్బందిలో సంతోషాన్ని నింపింది. పట్టుచీరలు అందుకున్న సిబ్బంది ఆనందం వ్యక్తం చేస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. దసరా పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని, అందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

పటేల్‌గూడలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఈర్ల రాజు ముదిరాజ్

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను అమీన్పూర్ మండలం, బీరంగూడ డివిజన్ పరిధిలోని పటేల్‌గూడ గ్రామంలో గ్రామ ప్రజలు, మహిళా సోదరీమణులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు, యువతులు రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మలను తీసుకుని పెద్ద ఎత్తున చెరువు కట్ట వద్దకు చేరుకున్నారు. బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఆనందోత్సాహాల మధ్య తెలంగాణ పూల పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో బీరంగూడ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ తన కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. తమ ఇంటి నుంచి ప్రత్యేకంగా భారీ పూల బతుకమ్మను తీసుకువచ్చి కుటుంబ సభ్యులందరితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళా సోదరీమణులకు, ఆడపడుచులకు సద్దుల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. బతుకమ్మ అంటే కేవలం పూల పండుగ మాత్రమే కాదు, మన తెలంగాణ సంస్కృతికి ప్రతీక, ప్రకృతిని ఆరాధించే పవిత్ర సంప్రదాయం, మహిళల ఐక్యతకు నిదర్శనం అని ఈర్ల రాజు ముదిరాజ్ పేర్కొన్నారు. తెలంగాణ నేలపై సహజంగా పూసే వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి గౌరీదేవిని ఆరాధించడం మన సంస్కృతిలోని గొప్పతనాన్ని చాటుతుందని అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పూలను పూజించడం, కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలందరూ కలిసి పండుగను జరుపుకోవడం బతుకమ్మ పండుగ ప్రత్యేకత అని తెలిపారు. తరతరాలుగా వస్తున్న ఈ గొప్ప సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పూలలో ప్రకృతి అందం కనిపిస్తుంది.. బతుకమ్మలో తెలంగాణ ఆత్మ కనిపిస్తుంది.. మహిళల చిరునవ్వుల్లో మన సంస్కృతి వైభవం ప్రతిబింబిస్తుందని ఆయన అన్నారు. పటేల్‌గూడ గ్రామంలో మహిళలు, యువతులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. ఇలాంటి పండుగలు గ్రామ ప్రజల మధ్య ఆత్మీయతను, ఐక్యతను మరింత పెంపొందిస్తాయని అన్నారు. తెలంగాణ ఆడపడుచులందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని.. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సంతోషం నిండాలని గౌరీదేవిని ప్రార్థిస్తున్నానని ఆయన పేర్కొంటూ మహిళా సోదరీమణులందరికీ హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా సోదరీమణులు, యువతులు, కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.

బండి వెనక బండి కట్టి 16 బండ్లు కట్టి ఇసుక మాయం చేస్తాం

అధికారుల నిర్లక్ష్యం వల్లే ఏదో రకంగా ఇసుక మాయం ..అంత మా ఇష్టమే ఏం చేసిన పట్టించుకున్న నాథుడే లేడు

వనపర్తి. అక్టోబర్19 క్రైమ్ మిర్రర్: వనపర్తి జిల్లా పెబ్బేరు మండలంలో అక్రమ ఇసుక దందాలో వ్యాపారులు ట్రెండ్ మార్చారు. ఒక్కపుడు అక్రమ ఇసుక రవాణాకు ట్రాక్టర్లును వాడే వారు.ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వం ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో ఇసుక వ్యాపారులు ట్రెండ్ మార్చారు.ఎద్దుల బండ్లతో పెబ్బేరు మండలం రంగాపురం కృష్ణానది నుంచి ఇసుక రవాణా చేస్తుంటే, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో, ఎద్దుల బండ్ల ద్వారా అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా సాగుతుంది.ప్రతి రోజు జోగులాంబ గద్వాల జిల్లా కొండపేట,తిమ్మాపురం,యాక్తాపూర్ గ్రామాలకు చెందిన ఎద్దుల బండ్ల ఇసుక వ్యాపారులు దాదాపు వందల సంఖ్యలో ఎద్దుల బండ్లు అక్రమ ఇసుక రవాణాకు తెరలేపుతున్నారు. కృష్ణానది నుంచి అక్రమ ఇసుక రవాణా ఆగడం లేదు. ఏకంగా తమ ఎద్దుల బండ్లను నీరు ఉన్న ప్రాంతానికి తీసుకెళ్లి ఇసుకను తోడుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి మూగజీవాలను నది మధ్యలో ఉంచి ఇసుక బండిలో నింపుతున్నారు.బీచుపల్లి,కొండపేట, యాక్తాపూర్, తిమ్మాపురం,ఎర్రవల్లి ప్రాంతాల నుంచి ఇసుకను ఇలా తీసుకొచ్చి వివిధ గ్రామాల్లో బండి ఇక రూ.2, వేల నుంచి రూ.3,వేల వరకు విక్రయిస్తున్నారు.ఇసుక నుంచి తైలం తీయొచ్చో లేదో గానీ పైసలు మాత్రం మస్తు పిండొచ్చని రుజువు చేస్తున్నాయి ఎద్దుల బండ్ల మాఫియా ముఠాలు.పెబ్బేరు మండలం రంగాపురం పుష్కరఘాట్ దగ్గర హద్దు అదుపు లేకుండా నడిపే ఎద్దుల బండ్లను చూస్తే మాత్రం ఎవరికైనా ఔరా మూగ జీవాలపై ఇంతటి దారుణమా అనిపించక మానదు.పట్టించుకోని అధికారులు... ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు, ఇతర అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తుండగా రెవెన్యూ అధికారుల అనుమతితోనే ఇసుక రవాణా చేస్తున్నారని కూడా కొందరు అంటున్నారు. కలెక్టర్ ఈ వ్యవహారంపై విచారణ జరిపిస్తే రంగాపురం పుష్కరఘాట్ దగ్గర కృష్ణానదిలో జరుగుతున్న ఇసుక దందా కథ వెలుగులోకి వస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు. వెంటనే కలెక్టర్ జోక్యం చేసుకొని విచారణకు ఆదేశించి అక్రమ ఇసుక వ్యవహారానికి పాల్పడుతున్న వారిపై తోడ్పడుతున్నవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

టిడిపికి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి గుడ్ బై!

సుదీర్ఘ సంబంధాన్ని వదులుకొని వైసీపీలోకి..

శ్రీకాకుళం మేయర్ గా ఆ పార్టీ నుంచి బరిలోకి..

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: ఏపీలో మున్సిపల్ ఎన్నికలవేళ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. రాజకీయ భవిష్యత్తు కోసం నేతలు పార్టీలు మారుతున్నారు. ఈ క్రమంలో శ్రీకాకుళం మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి టిడిపిని వీడి వైసీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు తెలుగుదేశం పార్టీలో కొనసాగింది ఆ కుటుంబం. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుతో రాజకీయంగా విభేదించి గట్టి పోరాటమే చేసింది. అటువంటి కుటుంబం మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వైసిపి గూటికి చేరేందుకు నిర్ణయం తీసుకుంది. శ్రీకాకుళం కార్పొరేషన్ మేయర్ పదవి జనసేనకు కేటాయించిన నేపథ్యంలో.. గుండ లక్ష్మీదేవి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

సుదీర్ఘ నేపథ్యం..

శ్రీకాకుళం నగరంలో తెలుగుదేశం పార్టీ అంటే గుండ కుటుంబం.. గుండ కుటుంబం అంటే తెలుగుదేశం అన్నట్టు పరిస్థితి ఉండేది. 1983 నుంచి 2019 వరకు మా కుటుంబమే టిడిపి బరిలో నిలిచేది. తొలుత గుండ అప్పల సూర్యనారాయణ.. 1983 నుంచి 1999 వరకు ఏకధాటిగా శ్రీకాకుళం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఒకసారి మంత్రి పదవి కూడా చేపట్టారు. నిజాయితీకి నిలువుటద్దం అన్న పేరు ఆయన సొంతం. అటువంటి ఆయన 2014 ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకుని తన భార్య లక్ష్మీదేవికి అవకాశం ఇచ్చారు. ఆమె మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఓడించి ఎమ్మెల్యేగా గెలిచారు. 2019 ఎన్నికల్లో మాత్రం అదే ధర్మాన చేతిలో ఓడిపోయారు . అయితే మొన్నటి ఎన్నికల్లో లక్ష్మీదేవి టిడిపి టికెట్ ఆశించారు. కానీ ఆమెను తప్పించి గొండు శంకర్ అనే ద్వితీయ శ్రేణి నాయకుడికి టికెట్ లభించింది. అయితే ఈ మొత్తం ఎపిసోడ్ వెనుక కింజరాపు ఫ్యామిలీ ఉందనేది గుండ కుటుంబం అనుమానం. అయితే పార్టీ ఎమ్మెల్సీ పదవితోపాటు నామినేటెడ్ పదవి కేటాయిస్తుందని లక్ష్మీదేవి ఆశించారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది.

సరైన గుర్తింపు దక్కక..

టిడిపిలో సుదీర్ఘకాలం పనిచేసిన మాజీమంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. అయితే టిడిపిలో అన్ని సంవత్సరాలు సేవలందించిన ఆ కుటుంబానికి అధినేత చంద్రబాబు నుంచి ఆశించిన స్థాయిలో ఓదార్పు లభించలేదు. పైగా శ్రీకాకుళం కార్పొరేషన్ మేయర్ పదవీ లక్ష్మీదేవికి కేటాయిస్తారని టాక్ నడిచింది. కానీ ఇక్కడ మేయర్ పదవిని జనసేనకు కేటాయించడంతో ఆశలు నీరుగారిపోయాయి. సరిగ్గా ఇదే సమయంలో వైసీపీ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు నుంచి ఆమెకు ఆహ్వానం అందింది. వైసీపీలోకి వస్తే మేయర్ పదవి ఇస్తామని ఆఫర్ చేశారు. అందుకే లక్ష్మీదేవి వైసీపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. దసరా తరువాత జగన్ సమక్షంలో వైసీపీలో చేరుతారని తెలుస్తోంది.

సగానికి పడిపోయిన అమెరికాకు వలసలు.. 91 దేశాలపై కఠిన ఆంక్షలు!

- ట్రంప్ సర్కార్ కఠిన విధానాలతో అమెరికాకు వలసలు సగానికి తగ్గిన వైనం
- ఫిబ్రవరిలో కేవలం 26,000 ఇమ్మిగ్రెంట్ వీసాలు మాత్రమే జారీ
- 91 దేశాల నుంచి వలసలు దాదాపు అసాధ్యంగా మారిన పరిస్థితి
- ఆఫ్రికా, పశ్చిమాసియా, ముస్లిం దేశాలపై ఆంక్షల తీవ్ర ప్రభావం
- భద్రతా కారణాల వల్లే ఈ చర్యలని చెబుతున్న ట్రంప్ ప్రభుత్వం



అమెరికాలో ట్రంప్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కఠినమైన వీసా నిబంధనల కారణంగా చట్టబద్ధమైన వలసలు ఒక్కసారిగా సగానికి పడిపోయాయి. 2025 చివరలో తీసుకువచ్చిన ఈ కొత్త విధానాల వల్ల ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికాకు వచ్చే వలసదారుల సంఖ్య గణనీయంగా తగ్గింది. ప్రభుత్వ డేటాను విశ్లేషించిన 'న్యూయార్క్ టైమ్స్' కథనం ప్రకారం ఈ పరిణామం అనేక దేశాల పౌరులపై తీవ్ర ప్రభావం చూపింది. ట్రంప్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ నెలకు సగటున 52,000 ఇమ్మిగ్రెంట్ వీసాలను జారీ చేసేది. ఈ వీసాలు పొందిన వారికి గ్రీన్ కార్డులు, శాశ్వత నివాస హోదా లభిస్తాయి. కానీ, కొత్త ఆంక్షల తర్వాత ఈ ఏడాది ఫిబ్రవరిలో కేవలం 26,000 వీసాలు మాత్రమే జారీ అయ్యాయి. ఇది ఏకంగా 50 శాతం తగ్గుదలను సూచిస్తోంది. తాజా నిబంధనల వల్ల 91 దేశాల నుంచి పౌరులు అమెరికాకు వలస రావడం దాదాపు అసాధ్యంగా మారింది. మరో 61 దేశాల వారికి అందుబాటులో ఉన్న వీసాల సంఖ్యను కూడా గణనీయంగా తగ్గించారు. ఈ ఆంక్షల ప్రభావం ముఖ్యంగా ఆఫ్రికా, మధ్యప్రాచ్య దేశాలపై తీవ్రంగా పడింది. ముస్లిం-మెజారిటీ దేశాల నుంచి వలసలు 90 శాతానికి పైగా క్షీణించాయి. ప్రాంతాల వారీగా చూస్తే.. సెంట్రల్ ఆసియా నుంచి వలసలు 99%, ఆఫ్రికా నుంచి 89%, తూర్పు యూరప్ నుంచి 84%, పశ్చిమాసియా నుంచి 81% మేర తగ్గాయి. అయితే, ఈ ఆంక్షల నుంచి కెనడా, మెక్సికో దేశాలకు మినహాయింపు లభించింది. కెనడా నుంచి వలసలు 142 శాతం, మెక్సికో నుంచి 17 శాతం పెరగడం గమనార్హం. భద్రతాపరమైన తనిఖీలను కఠినతరం చేయడం, వలసదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆధారపడే అవకాశాలను అంచనా వేయడానికే ఈ ఆంక్షలు విధించినట్లు ట్రంప్ ప్రభుత్వం చెబుతోంది. కేవలం ఇమ్మిగ్రెంట్ వీసాలు మాత్రమే కాకుండా, విద్యార్థులు, పర్యాటకులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలకు ఇచ్చే నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల జారీ కూడా తగ్గిందని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

యెమెన్‌లో దారుణం.. సైనిక శిబిరంపై క్షిపణి దాడిలో 25 మంది మృతి

ఘటనలో 25 మంది సైనికులు మృతి, 30 మందికి పైగా గాయాలు

షబ్వా ప్రావిన్స్‌లో ఘటన, హౌతీల పనేనని ప్రభుత్వ వర్గాల అనుమానం

ప్రభుత్వ దళాలు, హౌతీల మధ్య తీవ్ర పోరు నేపథ్యంలో ఈ దాడి

యెమెన్‌లో సోమవారం ఘోరమైన క్షిపణి దాడి చోటుచేసుకుంది. దేశ ఆగ్నేయ ప్రాంతంలోని షబ్వా ప్రావిన్స్‌లో గల ఒక సైనిక శిక్షణా శిబిరంపై జరిగిన ఈ దాడిలో కనీసం 25 మంది సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 30 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. 'షిన్హువా' కథనం ప్రకారం.. జర్దాన్ జిల్లాలోని అల్-ఆలం సైనిక స్థావరంలో గల శిక్షణా శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని మూడు క్షిపణులు దూసుకొచ్చాయి. ఈ దాడి జరిగినట్లు ప్రభుత్వ సైనిక అధికారి ఒకరు ధ్రువీకరించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని, కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోవడంతో వాటిని గుర్తించడం కష్టతరంగా మారిందని స్థానిక వైద్య వర్గాలు వెల్లడించాయి. సహాయక బృందాలు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం షబ్వాలోని ఆసుపత్రులకు తరలిస్తున్నాయి. ఈ ఘాతుకం వెనుక హౌతీ గ్రూప్ హస్తం ఉందని ప్రభుత్వ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అయితే, ఈ దాడికి తామే బాధ్యులమని హౌతీలు ఇప్పటి వరకు ప్రకటించలేదు. ఈ సైనిక స్థావరాన్ని అంతర్జాతీయ గుర్తింపు పొందిన యెమెన్ ప్రభుత్వ దళాలతో పాటు సౌదీ నేతృత్వంలోని సంకీర్ణ బలగాలు వినియోగిస్తున్నాయి. గత కొద్ది రోజులుగా ప్రభుత్వ దళాలకు, హౌతీలకు మధ్య పోరు ఉధృతమైన నేపథ్యంలో ఈ దాడి జరగడం గమనార్హం.

వేదికపై దలేర్ మెహందీకి అవమానం.. తాగొచ్చావంటూ మంత్రి ఫైర్!

ప్రముఖ పంజాబీ గాయకుడు దలేర్ మెహందీకి తీవ్ర అవమానం ఎదురైంది. ఉత్తరాఖండ్‌లో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రదర్శన ఇస్తుండగా, రాష్ట్ర కేబినెట్ మంత్రి సుబోధ్ ఉనియాల్ వేదికపైనే ఆయనను నిలదీశారు. దలేర్ మెహందీ మద్యం మత్తులో ఉన్నారని, పవిత్రమైన కార్యక్రమాన్ని అగౌరవపరుస్తున్నారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, టెహ్రీలోని కుంజాపురి మేళాలో ఈ ఘటన జరిగింది. దలేర్ మెహందీ ప్రదర్శన మధ్యలో మంత్రి సుబోధ్ వేదికపైకి వచ్చి మైక్ అందుకున్నారు. "నీకు సరిగ్గా మాట్లాడటమే రావట్లేదు, ఇక పాటేం పాడతావ్?" అని దలేర్ మెహందీని సూటిగా ప్రశ్నించారు. దీంతో అక్కడున్న వారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. మంత్రి అంతటితో ఆగకుండా, "ప్రజలకు వినోదం పంచుతావనే నమ్మకంతో నీకు అంత డబ్బు ఇచ్చి పిలిపించాం. కానీ నువ్వు మమ్మల్ని ఫూల్స్ చేస్తున్నావ్. ఇది చాలా తప్పు. నీకు పెద్ద పేరుందని ఇక్కడికి పిలిస్తే, ఇలా ప్రవర్తిస్తావా?" అంటూ తన అసంతృప్తిని వెళ్లగక్కారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించిన దలేర్ మెహందీ.. "సర్, దయచేసి వేదిక దిగి వెళ్లండి" అని చేతులు జోడించి కోరారు. మంత్రి, సింగర్ మధ్య జరిగిన ఈ వాగ్వాదానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ఘటనపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. కొందరు మంత్రి చర్యను సమర్థిస్తూ, "పవిత్ర వేదికపై మద్యం సేవించి రావడం దారుణం" అని కామెంట్ చేయగా, మరికొందరు "ఒక కళాకారుడిని బహిరంగంగా అలా అవమానించడం సరికాదు" అని అభిప్రాయపడుతున్నారు.

పల్లె పండుగ రోడ్డు ధ్వంసం!

వంద మీటర్ల రహదారిని ట్రాక్టర్ తో దున్నేసిన వైసిపి నేతలు

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్

వారి నుంచే డబ్బులు వసూలు చేయాలని అధికారులకు ఆదేశం

నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టాలని సూచన

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చాలా దూకుడుగా ఉంటారు. అంతే దూకుడుగా నిర్ణయాలు తీసుకుంటారు. తాజాగా వైసీపీ నేత నుంచి డబ్బులు వసూలు చేయాలని.. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. పల్లె పండుగ పథకంలో భాగంగా చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని పాడుచేసినందుకుగాను.. వైసిపి నేతలపై చర్యలకు ఉపక్రమించారు. ప్రస్తుతం ఇదే హాట్ టాపిక్ అవుతోంది. పల్లె పండుగ పేరుతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పెద్ద ఎత్తున పనులు చేపడుతున్న సంగతి తెలిసిందే. ఇది రాజకీయంగా కూటమికి ఎంతగానో మైలేజ్ తెచ్చిపెడుతోంది.

తిరుపతి జిల్లాలో..

తిరుపతి జిల్లా పుల్లంపేట మండల పరిధిలో ప్రభుత్వ ప్రజాధనంతో నిర్మించిన రోడ్డును ధ్వంసం చేసిన ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంత సముద్రం, పాపక్క గారి పల్లె గ్రామాల మధ్య పల్లె పండుగ కార్యక్రమం ద్వారా వేసిన రహదారిని సుబ్బారెడ్డి అనే వైసిపి నాయకుడితోపాటు ఆయన అనుచరులు ధ్వంసం చేశారు. ఈ ఘటన సంచలనంగా మారింది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ధ్వంసం ఘటనపై వివరాలు అడిగి తెలుసుకుని.. తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై కీలక ఆదేశాలు ఇచ్చారు.

వారం కిందట ఘటన..

వారం రోజుల కిందట పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో భాగంగా.. రూ. 4.75 కోట్ల వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. వైసీపీకి చెందిన సుబ్బారెడ్డి, వెంకట సుబ్బారెడ్డి తో పాటు వారి అనుచరులు దాదాపు 100 మీటర్ల మేర నూతనంగా నిర్మించిన రహదారిని ట్రాక్టర్ తో దున్నేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తక్షణం నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజా ప్రయోజనాల కోసం వేసిన రోడ్డును నాశనం చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ప్రత్యక్షంగా ఈ దారుణానికి పాల్పడిన వారితో పాటు.. వారి వెనుక ఉండి నడిపించిన రాజకీయ శక్తులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని తేల్చి చెప్పారు. ప్రజల సౌలభ్యం కోసం ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలకు ఎవరు నష్టం చేకూరుస్తున్నారో.. అలాంటి వారి నిజస్వరూపాన్ని సమాజం మొత్తానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పవన్ పేర్కొన్నారు. నిందితులపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రయోగించాలని ఆదేశించారు. ధ్వంసమైన రోడ్డు నిర్మాణానికి ఎంత ఖర్చయిందో అంచనా వేసి.. ఆ పూర్తి నష్టాన్ని బాధ్యులైన వ్యక్తుల నుంచి రికవరీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

ఆండ్రాయిడ్ యూజర్లకు గూగుల్ కొత్త భద్రత..

ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని రోజురోజుకు పెరిగిపోతున్న అధునాతన కాల్, మెసేజింగ్ స్కామ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు టెక్నాలజీ దిగ్గజం గూగుల్ ముందుకొచ్చింది. తన శక్తివంతమైన జెమినీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సరికొత్త యాంటీ-ఫ్రాడ్ ఫీచర్లను ప్రకటించింది. ఈ ఫీచర్లు మోసపూరిత సంభాషణలను, లింకులను గుర్తించి యూజర్లను అప్రమత్తం చేయడం ద్వారా వారిని ఆర్థిక నష్టాల నుంచి కాపాడనున్నాయి.

సంభాషణలను విశ్లేషించే ఎన్‌హాన్స్‌డ్ ప్రొటెక్షన్

ఈ అప్‌డేట్‌లో భాగంగా గూగుల్ మెసేజెస్‌లో "ఎన్‌హాన్స్‌డ్ ప్రొటెక్షన్ మోడ్" అనే కొత్త ఫీచర్‌ను గూగుల్ పరిచయం చేస్తోంది. ఇది యూజర్లు ఆప్ట్-ఇన్ చేసుకునే సదుపాయం. ఈ ఫీచర్ యాక్టివేట్ చేసుకున్నప్పుడు, తెలియని నంబర్ల నుంచి వచ్చే మెసేజ్‌ల సంభాషణ సరళిని క్లౌడ్ ఆధారిత జెమినీ ఏఐ మోడల్స్ విశ్లేషిస్తాయి. సాధారణ కీవర్డ్స్ మాత్రమే కాకుండా, నెమ్మదిగా నమ్మకం పెంచి మోసం చేసే (స్లో-బర్న్) స్కామర్ల ఉద్దేశాలను కూడా ఇది పసిగడుతుంది. "ప్రైవేట్ ఏఐ కంప్యూట్" అనే సురక్షిత విధానం ద్వారా యూజర్ల డేటాను ఎన్‌క్రిప్ట్ చేసి ప్రాసెస్ చేస్తామని, గూగుల్‌తో సహా మరెవరూ ఈ సమాచారాన్ని చూడలేరని కంపెనీ స్పష్టం చేసింది. పిక్సెల్ 6, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్ ఆ తర్వాతి మోడళ్లలో ఈ ఫీచర్ అందుబాటులోకి రానుంది. మరో కీలక ఫీచర్, ఆన్-డివైస్ ఏఐ అయిన జెమినీ నానోతో పనిచేసే "రియల్-టైమ్ లింక్ అనాలిసిస్". దీని ద్వారా యూజర్లు ఏదైనా అనుమానాస్పద లింక్‌పై క్లిక్ చేయకముందే దాని భద్రతను తనిఖీ చేయవచ్చు. కొత్తగా రిజిస్టర్ అయిన స్కామ్ వెబ్‌సైట్లను కూడా ఇది రియల్-టైమ్ సిగ్నల్స్ ఆధారంగా గుర్తించి హెచ్చరిస్తుంది.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
10 మంగళవారం 20-10-2026

ముగిసిన బతుకమ్మ సంబరాలు..
నేటి దసరా వేడుకలకు భారీ ఏర్పాట్లు

అంబేద్కర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

రావణ దహనం, బాణాసంచా ప్రదర్శనకు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని సూచన



సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: సద్దుల బతుకమ్మ సంబరాలు ముగియడంతో సంగారెడ్డి పట్టణం విజయదశమి వేడుకలకు ముస్తాబైంది. జగ్గారెడ్డి, నిర్మల జగ్గారెడ్డి ఆధ్వర్యంలో కింది బజార్ పెద్ద చెరువు కట్టపై బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించగా, నేడు అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు. కింది బజార్ పెద్ద చెరువు కట్టపై 8 టన్నుల పూలతో రూపొందించిన 32 అడుగుల మహా బతుకమ్మ, 6 వేదికలపై మహిళల ఆటపాటలు, కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వేలాది మంది మహిళలు పాల్గొనడంతో బతుకమ్మ సంబరాలు ఉత్సాహంగా ముగిశాయి.

దసరా ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న దసరా వేడుకల ఏర్పాట్లను సోమవారం రాత్రి జగ్గారెడ్డి పరిశీలించారు. స్టేడియంలో కలియతిరుగుతూ వేదిక నిర్మాణం, సౌండ్ సిస్టమ్, ప్రేక్షకుల సీటింగ్ ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. వేడుకలకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రధాన వేదిక ముందు అధికారులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాటు చేయడంతోపాటు సామాన్య ప్రజలు సైతం కార్యక్రమాలను సౌకర్యవంతంగా వీక్షించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు స్టేడియంలోని చివరి వరుసలో ఉన్నవారికి సైతం స్పష్టంగా వినిపించేలా నాణ్యమైన సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని సూచించారు.

రావణ దహనానికి పటిష్ట భద్రత

స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన భారీ రావణాసురుడి ప్రతిమను జగ్గారెడ్డి పరిశీలించారు. రావణ దహనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. బాణాసంచా ప్రదర్శన నిర్వహించే సమయంలో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ప్రేక్షకులకు సురక్షిత దూరంలో కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. గత మూడు దశాబ్దాలుగా సంగారెడ్డిలో జగ్గారెడ్డి ఆధ్వర్యంలో దసరా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి దహనం, బాణాసంచా ప్రదర్శనలు, ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. బతుకమ్మ సంబరాలతో పండుగ శోభను సంతరించుకున్న సంగారెడ్డిలో దసరా వేడుకల కోసం ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత కిషన్, నాయకులు జార్జ్, బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, శ్రీహరి, బెస్త నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

హైదర్‌గూడ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి,

గండిపేట(క్రైమ్ మిర్రర్): విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని హైదర్‌గూడ డివిజన్, అత్తాపూర్ సర్కిల్ ప్రజలందరికీ హైదర్‌గూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామ ఇంద్రపాల్ రెడ్డి హృదయపూర్వక దసరా శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే విజయదశమి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. దసరా పండుగను ప్రజలందరూ ఐక్యత, సోదరభావం, పరస్పర గౌరవంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన కోరారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. హైదర్‌గూడ డివిజన్ అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. దుర్గామాత ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు, విజయాలు చేకూరాలని కోరుకుంటూ మరోసారి డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు.

వెలిమెల తండాలో వైభవంగా శ్రీదేవి నవరాత్రి పూజలు

సేవాలాల్ స్వాములకు ఆర్థిక సహాయం అందించిన శాపురం నర్సింహా రెడ్డి

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 19: పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వెలిమెల తండాలో శ్రీదేవి నవరాత్రి పూజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముత్తంగి డివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శాపురం నర్సింహా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలో మహారాష్ట్రకు పాదయాత్రగా వెళ్లనున్న సేవాలాల్ స్వాములను ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తండాలో ప్రతిష్ఠించిన సేవాలాల్ మహారాజ్, భవానీ మాత విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక అర్చనలు చేశారు. స్వామివార్ల భిక్ష స్వీకరణ నిమిత్తం శాపురం నర్సింహా రెడ్డి భక్తిపూర్వకంగా ఆర్థిక సహాయం అందించారు. అనంతరం దేవతామూర్తుల ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మవారి, సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు ఉండాలని, ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, సేవాలాల్ భక్తులు, తండావాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమోహన్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా సోమవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రాంమ్మోహన్ రెడ్డి పాల్గొని ఆలయాన్ని ప్రారంభించి అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు చేశారు. గత మూడు రోజులుగా అమ్మవారికి ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా సుంకిరెడ్డి ప్రేమ్ ప్రకాష్ రెడ్డి కుటుంబ సభ్యులు యజ్ఞం హోమము నిర్వహించి అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కర్రె భరత్ కుమార్ అధ్యక్షులు తుప్పల అశోక్ కుమార్ హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బృంగి హరికృష్ణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు మూడు రోజులుగా ఘనంగా నిర్వహించారు. సోమవారం చివరి రోజున దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి జానపద కళాకారుడు ఆర్టిస్టు జంగి రెడ్డి బృందం చే భక్తి గీతాలు ఆటపాట ధూంధాం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలతో కుల్కచర్ల గ్రామంలో ఆధ్యాత్మికంగా పండగ వాతావరణంలో నవరాత్రి దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల్కచర్ల పిఏసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి, ప్రేమ్ ప్రకాష్ రెడ్డి, కృష్ణారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శేరి రామ్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బిజెపి పార్టీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సౌమ్య వెంకట్రాంరెడ్డి, సివిల్ కోర్ట్ అడ్వకేట్ సెల్మిల ముకుందం, కుల్కచర్ల మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, సెల్మిల్ల ఆనందం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేష్, యువ నాయకులు కుమ్మరి స్వామి, దళిత యువశక్తి యువజన సంఘం మండల మాజీ ప్రధాన కార్యదర్శి బైండ్ల బాలకృష్ణ రావు,ఆలయ కమిటీ సభ్యులు నాగని వెంకట్ రాములు, ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి మండలం లో డిజే సౌండ్ తో మహిళ మృతి

ఖమ్మం జిల్లాలో డీజే సౌండ్స్ తో మరో వ్యక్తి మృతి...

పట్టించుకోని అధికారులు

ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెరువుమాదారం గ్రామంలో బతుకమ్మ సంబరాల్లో విషాదం చోటు చేసుకుంది. విపరీతమైన డిజే సౌండ్ తో యలగాల భారతి (56) అనే మహిళ గుండె పోటు తో మృతి చెందారు. ఆదివారం రాత్రి గ్రామంలో నాలుగు డిజేలతో హంగామా సృష్టించిన బతుకమ్మ సంబరాల నిర్వాహకులు. నేలకొండపల్లి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా డీజే ల మోతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉత్సవాల పేరుతో సరదాల పేరుతో కొందరు ఆకతాయిలు గంజాయి బ్యాచ్ లు తోడై ఫుల్ బేస్ తో డీజే లతో ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నారు. ఆయన సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. చిన్న పిల్లలు పేషెంట్లు గుండె సంబంధిత వ్యాధుల కలవారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఖమ్మం జిల్లా చింతకాని మండలంలో కొద్ది నెలల క్రితం ఒక వ్యక్తి మృతి చెందగా మరోసారి నేలకొండపల్లి మండలంలో డీజే సౌండ్స్ దాటికి మహిళా మృతి చెందటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫంక్షన్లలో ఉత్సవాలలో డీజే ను పూర్తిగా నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు.

ఇప్పాయిపల్లి గ్రామంలో ఘనంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమం

కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు

భక్తులకు అన్నదానం చేసిన ఏం కంటి బాలయ్య నరసమ్మ కుటుంబ సభ్యులు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల:వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సామూహిక సోమవారం కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో దుర్గామాతకు పూజలు సమర్పించారు.గ్రామానికి చెందిన ఏంకంటి నరసమ్మ బాలయ్య గౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకోగా, పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో రాజకీయ నాయకులు పాల్గొన్న ప్రముఖులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బొలుసని భీమిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, కుల్కచర్ల ప్రభుత్వ వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్, స్థానిక సర్పంచ్ ఎర్రం పోటీ మల్లేష్, ఉప సర్పంచ్ వడ్డే లక్ష్మమ్మ వెంకటయ్య, మాజీ ఎంపీటీసీ మాలే కృష్ణయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఆనందం,పట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు తమ్మలి రామచంద్రయ్య, యువ నాయకులు కుమ్మరి స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింలు, కుల్కచర్ల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండుమల్ల సంధ్య ఆనంద్, మాలే పద్మ రఘుగౌడ్, నీల రాఘవేందర్, మధు, జగన్, శ్రీనివాస్, మల్లేష్, బాలయ్య, మాలే.రామచంద్రయ్య మందుల శంకర్ రాఘవేందర్ గ్రామ పెద్దలు మహిళా సంఘాల సభ్యులు భజన భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.